Bepil
మనిషికు, సుఖమునకు, ఎల్లప్పుడు వాడండి.

VISALAANDHRA, VIJAYAWADA - 4. Phone 376

* * * Regd No. H-203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 230] విజయవాడ • 7-11-1964 శనివారం [6 పేజీలు 8 పై.

దొంగ వ్యాపారాన్ని అరికట్టే ఆర్డినెన్సు జారీ

జీవితావసరవస్తువుల చట్టాన్ని ఉల్లంఘించినవారికి సంవత్సరంవరకు జైలు, 2 వేలవరకు జరిమానా

ప్రత్యేక మేజిస్ట్రేటుల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం

న్యూఢిల్లీ నవంబరు 5

నిత్యజీవితావసర వస్తువుల వ్యాపారంలో చట్టాలను అతిక్రమించే వర్తకులను ఎక్కడి కక్కడ విచారించి శిక్షించడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం నేడొక ఆర్డినెన్సు జారీచేసింది.

నిత్య జీవితావసర వస్తువుల వ్యాపారంలో చట్టాలను అతిక్రమించే వర్తకులను ఎక్కడి కక్కడే శిక్షించడానికి అనువుగా 1955 నిత్య జీవితావసర వస్తువుల చట్టాన్ని, 1952 క్రిమినల్ లా సవరణ చట్టాన్ని సవరించి దానికి ఈ ఆర్డినెన్సు ఉద్దేశించబడింది

ఆహార పదార్థాలతోపాటు, వంటకు ఉపకరించే నూనె గింజలు, నూనెలు అమ్మకానికి కూడా ఈ ఆర్డినెన్సు వర్తిస్తుందని నేడు హోం మంత్రిత్వశాఖ జారీచేసిన ప్రకటనలో వివరించారు.

నిత్యజీవితావసర వస్తువుల చట్టాన్ని అతిక్రమించే వర్తకులను ఎక్కడికక్కడే విచారించి, శిక్షించడానికి వీలుగా మేజిస్ట్రేట్‌ను ప్రత్యేకంగా నియమించడానికి ఈ ఆర్డినెన్సువల్ల రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం దఖలు పడుతుంది

అలాంటి వర్తకులకు సంవత్సరానికి మించని జైలు శిక్ష విధించే అధికారం ఆ మేజిస్ట్రేట్లకు వుంటుంది.

ఆమేజిస్ట్రేటు నెలలో పుశిక్షగాని రు 2 వేల లోపు జరిమానా విధించినప్పుడు 2 నెలల లోపు జరిమానా విధించినప్పుడు గాని, అప్పీల్ చేసుకొనే అధికారం శిక్షితులకు వుండదు

నిత్య జీవితావసర వస్తువుల చట్టాన్ని అతిక్రమించే వ్యక్తులోళ్ళ హోదాను బట్టి ఆర్డినెన్సుక్రింద ఎక్కడికక్కడే విచారించి శిక్షించబడతారు

ఈ ఆర్డినెన్సుపై రాష్ట్రపతి నేడు సంతకం చేశారు. నేటినుంచి ఇది అమలులోకి వస్తుంది

కాంగో విముక్తి యోధులపై కిరాయి సైనికుల దాడి

విమోపాల్డ్‌విల్లి, నవంబరు 5

తూర్పాన్య కాంగోలో ప్రభుత్వ సైన్యాలు, కిరాయి సైన్యాలుకలసివచ్చి విముక్తి దళాలపై నిన్న దాడి చేసి 300 మంది విముక్తి సైనికుల్ని చంపినట్లు నేడిక్కడొక ప్రకటన వెలువరించింది.

విముక్తి దళాలు ఒక దక్షిణాఫ్రికా కిరాయి సైనికుణ్ణి హతమార్చాయి. మరికొంతమందిని గాయపర్చాయి.

నెవాడా వద్ద అమెరికా చేపట్టిన భూగర్భ అణుపరీక్ష

వాషింగ్టన్ నవంబరు 5

నెవాడావద్ద అమెరికా అణుశక్తి కమిషన్ నేడొక భూగర్భ అణుపరీక్ష జరిపింది.

పెద్ద ఆణుపరీక్ష ఎత్తికాలలో అణుశక్తి కమిషనుగారికి అవసరమయిన సౌకర్యాలకొరకు ఈ పరీక్ష జరిపాడు ఈ పరీక్ష 1320 అడుగులలో జరిగింది.

చైనాప్రధాని చౌ ఎన్ లై మాస్కో ఆగమనం

విమానాశ్రయంలో కోసిగిన్ స్వాగతం

మాస్కో నవంబరు 5

చైనా ప్రధాని చౌ ఎన్ లై పెకింగ్‌నుంచి విమానంలో నేడిక్కడకు చేరారు

విమానాశ్రయంలో చౌ ఎన్ లైకి సోవియట్ ప్రధాని కోసిగిన్ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ కార్యదర్శులు ఇద్దరు స్వాగతం ఇచ్చారు

1963 జూలై తరువాత చైనా ఉన్నత నాయకులు మాస్కోకు రావటం ఇదే మొదటి సారి

చౌ మాస్కో ప్రయాణంపై టోకియో వర్గాల వ్యాఖ్య

టోకియో నవంబరు 5

సోవియట్ యూనియన్ కొత్తనాయకుల ధోరణి ఎలావున్నదో తెలుసుకొనటంకోసం చైనా ప్రధాని చౌ ఎన్ లై మాస్కో వెళ్ళుతున్నారని ఇక్కడి చైనా వ్యవహారాలలో నిపుణులయిన వారు వ్యాఖ్యానిస్తున్నారు.

సోవియట్ నాయకులు చైనా నాయకులను ప్రత్యేకంగా రాజకీయ, సిద్ధాంత తర్కలకు ఆహ్వానించారని భావించడానికి ఆస్కారం లేదని, అయితే అక్టోబరు విప్లవ దినోత్సవ వందర్యాన్ని పురస్కరించుకొని, సోవియట్ నాయకుల ధోరణిని గమనించడానికి, తాము రాజకీయ సిద్ధంగావున్నామని సోవియట్ నాయకులకు తెలపడానికి చౌ ఎన్ లై మాస్కో వెడుతున్నట్టు ఆ వరాలు వివరిస్తున్నాయి

రష్యా విప్లవ 47 వ వార్షికోత్సవం

మాస్కో నవంబరు 5

రష్యా విప్లవం 47 వ వార్షికోత్సవానికి ఆహ్వానితులైన వివిధ దేశాల కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధివరాల జాబితాను ఇజ్వెస్తియా నేడు ప్రకటించింది.

ఇప్పటికప్పుడే బల్గేరియా ఉత్తరకొరియా ప్రతినిధి వరాలు మాస్కో చేరాయి వీరుగాక హంగరీ ఉత్తర వియత్నామ్ తూర్పుజర్మనీ, వ్రజా చైనా ఉత్తర కొరియా క్యూబా మంగోలియా పోలెండ్, రుమేనియా ఆస్ట్రేలియా యుగోస్లావియా మొదలైన దేశాల ప్రతినిధివర్గాలు మాస్కో రానున్నాయి.

ఇటలీ పార్టీ ప్రతినిధులు హాజరుకావటంలేదని ప్రకటన

రోమ్, నవంబరు 5

అక్టోబరు విప్లవం 47 వ వార్షికోత్సవానికి తమ పార్టీ ప్రతినిధులు హాజరు కావటంలేదని ఇటలీ కమ్యూనిస్టుపార్టీ పత్రికా కార్యాలయం వారు నేడిక్కడ తెలియజేశారు

అక్టోబరు విప్లవం 40 వ వార్షికోత్సవానికి మినహా మిగిలిన వార్షికోత్సవాలకు ఇటలీపార్టీ ప్రతినిధులు హాజరు కాలేదనికూడా వారు తెలియజేశారు

మాస్కోకు ప్రతినిధులను పంపరాదనే నిర్ణయం నేటి ఉదయం తీసుకున్నట్టు ఒక వార్తావత్రిక తెలియజేసింది.

క్విలన్ పాఠశాలల విద్యార్థుల ప్రదర్శన

బియ్యాన్ని సరఫరా చేయాలని డిమాండు

క్విలన్ నవంబరు 5

బియ్యాన్ని సరఫరా చేయవలసిందిగాకోరుతూ సుమారు వెయ్యిమంది పట్టణంలోను చుట్టువట్టగల పాఠశాలల విద్యార్థులు నేటి సాయంత్రం ఇక్కడ పట్టణంలో పెద్దప్రదర్శన గావించారు

పట్టణ మున్సిపాలిటీ ప్రాంతానికి దగరలో గల చుట్టువట్ల పాఠశాలలనుండి యెక్కువగా విద్యార్థులు వచ్చి ఈప్రదర్శనలో పాల్గొన్నారు

వీరు పట్టణంలోని ముఖ్య వీధులగుండా వూరేగింపు జరిపారు బియ్యాన్ని సరఫరా చేయవలసిందిగా దిమాండుచేస్తూ వీరు వినాదాలిచ్చారు

తరువాత వీరు కలెక్టరు కార్యాలయానికి వెళ్ళారు అక్కడ వీరి ప్రతినిధులు కలెక్టర్ పర్సనల్ అసిస్టెంటును కలుసుకొని, వారి ఇబ్బందుల్ని వివరించి, బియ్యాన్ని వెంటనే సరఫరా చేయించవలసి దిగా కోరారు.

సోషలిస్టు శిబిరం ఐక్యతకు అవకాశం

చైనా విదేశాంగమంత్రి చెన్ యీ వ్యాఖ్య

అల్జీర్స్, నవంబరు 5

కృశ్చేవ్ తొలగింపుతో సోషలిస్టు శిబిరంలో ఐక్యతను పునరుద్ధరించటానికి, సోవియట్ యూనియన్, చైనాలమధ్య సంబంధాలు మెరుగుపర్చడానికి అవకాశాలు ఏర్పడినట్టు చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ యీ నేడిక్కడ అన్నారు

అల్జీరియా విప్లవ దినోత్సవాలలో పాలొని స్వదేశానికి తిరిగి వెడుతూ మార్షల్ చెన్ యీ విమానాశ్రయంలో ఈ ప్రకటన చేశారు. ఆయన వారం రోజులపాటు అల్జీరియాలో పర్యటించారు

సోవియట్ నాయకులతో సిద్ధాంత చర్చలు జరపడానికి చైనా ప్రధాని మాస్కోకు వెళ్ళడం ముదావహం అని ఆయన అన్నారు.

వర్తమాన అంతర్జాతీయ పరిస్థితి విప్లవకర వ్రజాస్వామ్యానికి అనుకూలంగాను, సామ్రాజ్యవాదులకు ప్రతికూలంగాను వున్నదని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

ఆసియా ఆఫ్రికా దక్షిణ అమెరికా దేశాలూ, సోషలిస్టు రాజ్యాలూ మరింత సన్నిహితంగా సమైక్యమైతే అమెరికా సామ్రాజ్యవాదుయొక్క దురాక్రమణ పూరిత యుద్ధ విధానాన్ని తమ్మ చేయడం సామ్రాజ్యవాద వలస నయా వలస విధానాలను ఓడించడం శాయమని మార్షల్ చెన్ యీ అన్నారు.

అణుశక్తితో నడిచే వర్తక నౌకాదళం

త్వరలో నిర్మాణం కావచ్చునని సోవియట్ అధికారి

మాస్కో నవంబరు 5

తియాకల్లో (అణుశక్తి ఉత్పాదకయంత్రాల) నిర్మాణం అల్పులు అంతకంతకు తక్కువ కావటంవల్ల, అణుశక్తితో నడిచే వర్తకనౌకా దళం నిర్మాణానికి ఇక సకనిద్దంకావచ్చునని సోవియట్ వర్తకనౌకా నిర్మాణాధికారి టోరిన్ బుబోనోవ్ నేడు తెలిపారు త్వరలో ఇటువంటి నౌకాదళం తయారవుతుందనే దుమ్ము తనకు సందేహంలేదని ఆయన అన్నారు

ఏబిసిసి సందర్భంగా ముఖ్య కేంద్రాల నుండి గుంటూరుకు ఆర్ టి.సి. వారు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు

గోల్డువాటర్ ఓటమికి రాక్ ఫెల్లర్ కారణం

నిక్సన్ వ్యాఖ్య

న్యూయార్కు నవంబరు 5

బారీ గోల్డువాటర్ ఓటమికి న్యూయార్కు గవర్నర్ రాక్ ఫెల్లర్ ప్రధాన కారకుడని అమెరికా మాజీ ఉపాధ్యక్షుడు రిచర్డు నిక్సన్ నేడు విమర్శించారు

పత్రికా గోష్ఠిలో నే డిక్కడ నిక్సన్ మాట్లాడుతూ రాక్ ఫెల్లరును తమ నాయకుడుగా ప్రజలు ఆమోదించ జాలరనికూడా అన్నాడు.

ఓట్లు తారుమారు

ఓహి నవంబరు 5

క్లీవ్‌లాండ్ కౌంటిలో వెనెట్‌కు జరిగిన పోటీలో పోలయిన ఓట్లను లెక్కించే సందర్భంలో ఒక చిన్న పొరపాటు జరగటంతో రిపబ్లికన్ అభ్యర్థి హెచ్చు టాన్ గెలిచే అవకాశం కన్పించింది కాని చివరకు ఆపొరపాటు కనుగొనబడ్డ తో డెమొక్రటిక్ అభ్యర్థి స్టెఫెన్ యంగ్ పెద మెజారిటీతో గెలుపొందాడు.

సిరిమావో అభినందన

కొలంబో నవంబరు 5

అమెరికా అధ్యక్ష పదవికి అత్యధిక మెజారిటీతో ఎన్నికైన జాన్సన్‌ను అభినందించుటకు సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో నేడొక సందేశం పంపారు

ప్రపంచ శాంతి సంరక్షణ అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి మీ కృషి జయప్రదం కావాలని సింహళ ప్రభుత్వం ప్రజలు వాంఛించుచున్నారని అభిన తన సందేశంలో పేర్కొన్నారు

మీ పదవీకాలంలో మన ఉభయ దేశాల మధ్య ఇతోధిక సహకారం అభివృద్ధి కాగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు

ఈజిప్ట్ శాసనసభ

కైరో నవంబరు 5

ఐక్య అరబ్బు రిపబ్లిక్ (ఈజిప్ట్) జాతీయ శాసనసభ ద్వితీయ సమావేశం వచ్చే గురువారం నాడు ప్రారంభమవుతుంది అధ్యక్షులు నాజర్, ప్రధాని అలిసాబ్రి ఈ సమావేశంలో ప్రసంగిస్తారు.

సోవియట్ - టర్కీల సాంస్కృతిక ఒప్పందం

మాస్కో, నవంబరు 5

సాంస్కృతి విజ్ఞానశాస్త్ర రంగాలలో సన్నిహిత సంబంధాలను గురించి సోవియట్, టర్కీ దేశాలమధ్య కుదిరిన ఒప్పందంపై నేడు సంతకాలు జరిగాయి ఈ ఒప్పందం గడువు మూడేళ్ళు

సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికో ప్రస్తుతం మాస్కోలో ఉన్న టర్కీ విదేశాంగమంత్రి ఎర్కిన్‌లు ఈఒప్పందంపై సంతకం చేశారు సోవియట్-టర్కీ నంబంధాలలో కుతి పరిణామాలు జరుగుతున్నాయనీ ఉభయ దేశాలమధ్య సంబంధాలు మెరుగయే హావభావలు కనబడుతున్నాయనీ గ్రోమికో ఈ సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారని 'టాస్' వార్తాసంస్థ తెలిపింది

అంగారక గ్రహానికి అమెరికా రాకెట్ ప్రయోగ వైఫల్యం

కేప్‌కెనడీ నవంబరు 5

అంగారక గ్రహం ఫోటోలను తీయటానికి నేడు అమెరికా మారినర్ అంతరిక్ష రోదసీ రోకెట్ ప్రయోగించటం జరిగింది

బుబోట్ ఆకాశంలోకి వెళ్ళిన ఈ రాకెట్ ప్రయోగించిన నంజె చిమిషాల్లో మబ్బుల్లో అదృశ్యమై అంతరిక్షంలోకి వెళ్ళింది

కాని ఈ అంతరిక్ష రాకెట్ అనుకున్న ప్రకారం వేగాన్ని అందుకోలేకపోయి విఫలం అయిందని ఇక్కడ అధికారులు ప్రకటించారు

దీనిని ప్రయోగించిన నాలు గంటలకు పునే ఇది సంభవించిందని వీరు తెలియజేశారు

భూమినుండి అంగారక గ్రహానికి 35 కోట్ల మైళ్ళ ప్రయాణం జేసే ఈ రాకెట్ నుండి, జోహన్స్ బర్గ్‌వద్దను, దక్షిణ ఆస్ట్రేలియా ఊమెరా వద్దను గల స్టేషన్‌లలో సిగ్నల్సును రికార్డు చేయటం జరిగింది

ఈ అంతరిక్ష రాకెట్ ప్రయోగం అంగారకగ్రహంయొక్క చాయా చిత్రాలను గ్రహం దగరనుండి తీయాలని అక్కడ ప్రాణవం దారం ఏమైనా వుందేమో కనుగొనాలని ఉద్దేశించబడింది

భూమినుండి అంగారకగ్రహానికి 35 కోట్ల మైళ్ళదూరంవుంది అక్కడినుండి పోటోలను భూమిమీదకు ప్రసారంచేయటానికి 9 గంటలు పడుతుంది.

లంక సమ సమాజ్ పార్టీ తిరుగుబాటు వార్త కేవలం నిరాధారం

శ్రీమతి బండారునాయకె ప్రకటన

కొలంబో నవంబరు 6

లంకసమసమాజ పార్టీలోని ఇద్దరు అగ్రనాయకులు ప్రభుత్వంమీద తిరుగుబాటుకు పథకం వేశారన్న వార్తలకు ఎట్టి ఆధారమూ లేదనీ రహస్య పరిశోధక శాఖలు విచారించిన మీదట ఈ విషయాన్ని తాను నిర్ధారణ చేసుకొనే ఈ ప్రకటన చేస్తున్నాననీ సింహళ ప్రధాని శ్రీమతి బండార నాయకే నేడిక్కడ ప్రకటించారు

కోజికోడ్ జిల్లాలో కరువు పరిస్థితి

కాలికట్ నవంబరు 5

కేరళలోని కోజికోడ్‌జిల్లా గ్రామ ప్రాంతాలలో ఆహార పదార్థాల కొరత కారణంగా పరిస్థితి చాలా విషమంగా వున్నదని కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని కోజికోడ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రికి కేరళ గవర్నరుకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కి కేరళ గవర్నరు సలహాదారుడికి నేడిక్కడి నుండి టెలిగ్రాములు ఇచ్చారు.

వారానికి కుటుంబానికి ఒక లీటర్ బియ్యం మాత్రమే ఇక్కడ యివ్వటం జరుగుతూవున్నదని, అందుచేత పరిస్థితి చాలావిషమంగా వున్నదని ఈ టెలిగ్రాముల్లో వీరు తెలియజేశారు

బియ్యాన్ని ఈ ప్రాంతానికి వెంటనే సరఫరాజేసి వస్తున్న ఆహార కొరతను తీర్చవలసిందిగా అధికారుల్ని వీరు కోరారు

సిరియాలో జాతీయ న్యాయస్థానాల రద్దు

డమాస్కస్, నవంబరు 5

సిరియాలోని "జాతీయ రక్షణ న్యాయస్థానాలను రద్దుపరస్తూ నేడొక ప్రకటన వెలువడింది

1963 జూలై 18న సిరియాలో సైనిక సమితి ఏర్పడింది, గత సంవత్సరం ఏప్రిల్ మాసంలో జాతీయ రక్షణ న్యాయస్థానాలు నెలకొల్పటం జరిగింది

సైనిక సమితులు జాతీయరక్షణ న్యాయస్థానాలు విచారిస్తున్న కేసులన్నింటినీ ఆయా కేసులకు చెందిన సాధారణ న్యాయస్థానాలలో విచారిస్తాయి.

అస్ట్రేలియా విమానంపై వియత్ కాంగ్ గెరిల్లాల కాల్పులు

కాన్‌బెర్రా, నవంబరు 5

దక్షిణవియత్నాంలోని వియత్ కాంగ్ గెరిల్లాలు ఆస్ట్రేలియా వైమానికదళ విమానంపై నేడు క్రిందనుండి కాల్పులు జరిపి దెబ్బతీశారు

వియత్‌కాంగ్ గెరిల్లాలపై విమానం దాడి చేస్తుండగా గెరిల్లాలు తిరిగి ఈ దెబ్బతీశారు

సైగాన్‌కు దక్షిణ 25 మైళ్ళ దూరంలో వున్న 4 ప్రభుత్వ సైనిక శిబిరాలపై నిన్న ఉదయం గెరిల్లాలు దాడిచేసి, 16 గురు సైనికుల్ని హతమార్చారు 19 మంది ప్రభుత్వ సైనికులు ఏమయ్యారో తెలియటంలేదు

ఈ దాడిలో 45 గురు గెరిల్లాలు దక్కిపోయారు

ఐరాసలో తిరిగి టిబెట్ సమస్య

ఐరాస నవంబరు 5

తమ ప్రభుత్వం టిబెట్ సమస్యను ఐరాస సర్వప్రతిపత్తి మండలి ఎదుట పెట్టదానికి నిశ్చయించినట్లున్నదనీ అన్ని విషయాలూ జాగ్రత్తగా పరిశీలించిన మీదట ఈ నిర్ణయానికి వచ్చిందనీ ఐరాస లోని సిలోన్ ప్రతినిధి సాల్వాడోర్ లోపెజ్ నేడు తెలిపారు.

ఫ్రెంచి సైనిక పథకంలో అణ్వాయుధాలకు ప్రాధాన్యం

— నిర్బంధ సైనిక సర్వీసు రద్దు

పారిస్ నవంబరు 5

అణ్వాయుధాల తయారీకి ప్రాధాన్యత యిస్తూ, వచ్చే 5 సంవత్సరాల వరకు దీర్ఘ కాలిక సైనిక పథకాన్నొకదానిని ఫ్రెంచి ప్రభుత్వం నేడు పార్లమెంటుకు సమర్పించింది,

నిర్బంధ మిలటరీ సర్వీసును రద్దుచేసింది 1965-70 సంవత్సరాలకు రూపొందించిన ఈ పథకాన్ని నిన్న మంత్రివర్గం ఆమోదించింది.

నెపోలియన్ పరిపాలన తర్వాత నిర్బంధ సైనిక సర్వీసును రద్దుచేయటం ఇదే ప్రథమం.

తూత్తుకుడి హార్బర్ పథకానికి ప్రారంభోత్సవం

తూత్తుకుడి నవంబరు 5

ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి నేడిక్కడ తూత్తుకుడి హార్బర్ పథకానికి లాంఛనంగా ప్రారంభోత్సవం జరిపారు. ఈ పథకానికి 15 కోట్లు ఖర్చవుతుంది

ఈ సందర్భంలో జరిగిన సభకు కేంద్ర రవాణా మంత్రి రాజ్‌బహదూర్ అధ్యక్షత వహించారు

తూత్తుకుడిలో ప్రారంభోత్సవం జరగటం మద్రాసు రాష్ట్ర చరిత్రలో జ్ఞాపక ముంచుకోతగిన రోజనీ దేశంలో పెరుగుతున్న, నిర్మాణ మవుతున్న రేవులు మన పారిశ్రామిక వాణిజ్యాభివృద్ధికి కార్యాధారమని శ్రీ శాస్త్రి చెప్పారు.

ఈ పథకాన్ని పూర్తిగా భారతీయ ఇంజనీర్లే రూపొందించారంటే అదెంతో సంతోషకరమైన అంశం హార్బర్ ఇంజినీరింగ్‌లో మనకు తగినంత సాంకేతిక పరిజ్ఞానంలేదు నేడిక్కడ ఇంజనీర్లను విదుత్సాహపర్చటం లేదు. సివిల్, మెకానికల్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో మనం గణనీయమైన అభివృద్ధిని సాధించాము హార్బర్ ఇంజినీరింగ్‌లో కూడా మొదటిశ్రేణి ఇంజనీర్లు మనకు కావాలి అవసరమయితే ఈ పథకం విషయంలో విదేశీ నిపుణులను సదప్రదించటం మంచిది

అంతకుముందు చీఫ్ ఇంజనీర్ శ్రీ పిళ్ళై పథకంలక స్వాగతంచెబుతూ 1959లో న్యూజీలాండ్ నుండి ఇక్కడ ఆరంభమయిన పథకం ఇప్పుడు పూర్తి కావస్తోందని తెలిపారు

ప్రధాని శ్రీ శాస్త్రి మద్రాసు ఆగమనం

మద్రాసు నవంబరు 6

భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ప్రత్యేక విమానంలో నేటి ఉదయం 11-30 గంటలకు మద్రాసు వచ్చారు. ఇక్కడ వీరు ఒక రోజు వుంటారు

మీనంబాకం విమానాశ్రయంలో మద్రాసు గవర్నరు శ్రీ జయ రామరాజ ఒడియార్ మొట్టమొదట శ్రీశాస్త్రికి పూలదండవేసి స్వాగతం చెప్పారు ఇక్కడి నుండి మద్రాసు రేవులో వెల్‌డాక్‌కు శ్రీ శాస్త్రి ప్రారంభోత్సవం జరిపారు.

ఎన్నికల తగవుల్లో ముగ్గురి మరణం

పశ్చిమ పాకిస్తాన్‌లో

కరాచీ నవంబరు 5

పశ్చిమ పాకిస్తాన్‌లోని రహీంయార్ ఖాన్ జిల్లాలోని పోలింగ్ స్టేషన్‌వద్ద జరుగవలసివుండ రెచ్చిపోయి కాల్పులు జరుపుకోవటంతో ముగ్గురు చనిపోయారు

గత శనివారంనాడు ఎన్నికల ప్రారంభమయినప్పటినుండి మొత్తం ఏడుగురు చనిపోయారు.

జపాన్ నౌకాశ్రయానికి అమెరికా అణు జలాంతర్గామి

నిరసనగా టోకియో విద్యార్థుల ప్రదర్శన

వాషింగ్టన్, నవంబరు 5

వచ్చేవారంలో ఒక అమెరికా అణు జలాంతర్గామి జపాన్ నౌకాశ్రయానికి "స్నేహ, సౌహార్ద" చిహ్నంగా వస్తుందని అమెరికా అధికారవర్గాలు నేడు ప్రకటించాయి ఇందుకు నిరసనగా వేయిమంది విద్యార్థులు టోకియోలో పైకాయింపు ప్రదర్శన జరిపారు

అమెరికా అణు జలాంతర్గామి తమ నౌకాశ్రయాలకు రావటానికి జపాన్ వర్గాలు కొన్ని తమ వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్న దృష్ట్యా ఈ జలాంతర్గామి అణు ఆయుధాలులేక దా వెళుతుందని వీరన్నారు

ఆగస్టు 28 వ తేదీన జపాన్ - అమెరికాల మధ్య కుదిరిన ఒప్పందంక్రింద తమ జలాంతర్గాములు వెళుతున్నాయని ఈ వర్గాలవారు తెలిపారు అయితే తరువాతి జలాంతర్గామి బచ్చిరంగా ఏ తేదీన జపాన్ నౌకాశ్రయానికి చేరేదీ చెప్పలేదు అలాగే జలాంతర్గామి పేరు కూడా వెల్లడించలేదు

అమెరికా సప్తమ నౌకాదళంలోవున్న జలాంతర్గాములు 2 300-3 700 టన్నులవి ఉన్నాయి అయితే ఈ రకం జలాంతర్గాములు జపాన్ తీరానికి వెళ్ళవని అమెరికావర్గాలవారు చెబుతున్నారు

టోకియోలో విద్యార్థుల ప్రదర్శన

జపాన్ రేవులకు అమెరికా జలాంతర్గాముల రాకకువ్యతిరేకనగా పైకాయింపు ప్రదర్శన జరిపిన వేలమంది విద్యార్థి ప్రదర్శకులను ఉక్కు శిరస్త్రాణాలు ధరించిన పోలీసులు, పాయుధ శకటాలతోవచ్చి చెదరగొట్టారు.

ఈ సందర్భంలో జరిగిన చిన్నపాటి పర్వణలో ఒక పోలీసు కానిస్టేబుల్ గాయపడ్డాడు.

అక్కడి నుండి కదలడానికి నిరాకరించిన సుమారు 6 గురు విద్యార్థుల్ని అరెస్టు చేశారు ఈ ప్రదర్శన కారణంగా అరగంటకుపైగా రాకపోకలు నిలిచిపోయాయి ఇలా జరగటం గత వారోజులలో ఇది రెండవసారి

ట్రేడ్ యూనియన్ సమాఖ్య నిరసన ప్రదర్శన ఏర్పాటు

టోక్యో, నవంబరు 5

అమెరికా అణు జలాంతర్గాముల జపాను రేవులకు వచ్చే తంతర్వంలో వాటి రాకకు నిరసనగా జపాను దేశంలో పెద్దస్థ నటువంటి వామపక్ష జపాన్ ట్రేడ్ యూనియన్ పెద్ద ప్రదర్శన ఏర్పాటు చేయనున్నదని ఆ యూనియన్ అధికార ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ తెలియజేశారు

సోవియట్ పార్టీ ప్లీనం సమావేశం

యువజన నాయకుడు పావెలవ్ ప్రశంస

పారిస్ నవంబరు 5

ఈమధ్య జరిగిన సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ ప్లీనం సమావేశం పార్టీ యొక్క ఏకకాలనదృశమైన వ్యవహారాన్ని లెనిన్ బోధనలవల్ల అవందల విశ్వాసాన్ని మరింత ద్విగుణీకృతం చేసిందని సోవియట్ కమ్యూనిస్టు యువజనసంఘ కార్యదర్శి పావ్ లవ్ అక్టోబరు 9 వ తేదీ 'కామ్ సోమల్ స్కయ ప్రావ్దా' లో వ్రాసినవ్యాసంలో వివరించారు.

కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత

'పార్టీలైఫ్' సంపాదకీయం

మాస్కో, నవంబరు 5

కమ్యూనిస్టు దేశాలమధ్య స్నేహ, సహకారాలను పటుతరం చేయటం అంతర్జాతీయ కర్తవ్యంగా సోవియటు కమ్యూనిస్టుపార్టీ భావిస్తున్నదని సోవియట్‌పార్టీ పక్ష పత్రిక 'పార్టీ లైఫ్' తన సంపాదకీయంలో పేర్కొన్నది.

బుడమేరు వరద నిరోధానికి సూచనలు

నిపుణుల కమిటీకి బుడమేరు రైతు సంఘం విజ్ఞప్తి

గుడివాడ నవంబరు 5

కేంద్రప్రభుత్వం నియమించిన వరద నిరోధక కమిటీ ఉప్పుపేరు వచ్చిన వందర్యంలో బుడమేరు రైతు సంఘాధ్యక్షులు శ్రీ పర్వతనేని బసవశంకరరావు, కార్యదర్శి శ్రీ బొప్పన వెంకటేశ్వరరావు బుడమేరు ప్రాంతంలో వరద నిరోధానికి కొన్ని సూచనలు చేస్తూ విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

విజ్ఞప్తి పత్రం లో ముఖ్యాంశాలివి :

కృష్ణా - గోదావరి నదులకు మధ్యగల కొల్లేరు సరస్సులో బుడమేరు తమ్మిలేరు, ఎర్రకాల్వ రామిలేరు, గుండేరు మొదలగు వాగులు నీరువచ్చి పడుతుంది వీటిలో అన్నిటికి బుడమేరు పెద్దది. ఇది ఇంచుమించు ఏటా పొంగి, విజయవాడ గన్నవరం, గుడివాడ కైకలూరు తాలూకాలలోని పంటలకు అపారనష్టం కలుగచేస్తున్నది

ఈ ఏడు దీనివల్ల రెండులక్షల ఎకరాల పంట జలమయమయి ది.

బుడమేరుకు మళ్ళింపు కాల్వ కరకట్టలు వరదను నిరోధించలేకపోయ్యాయని ఈ యేటి అనుభవం నిరూపించింది కాబట్టి కింది చర్యలు తీసుకోవాలని కోరు తున్నాము.

1 బుడమేరు రిజర్వాయరును నిర్మించాలి,

2 మళ్ళింపు కాల్వ వెడల్పును రెట్టింపు చేయాలి,

3 కరకట్టలను కనీసం మరో ఒక్క అడుగు ఎత్తు పెంచాలి

4 కరకట్టలను పెదముల్లగాడి వరకు పొడిగించాలి,

5 గుర్తింపు రాళ్ళకు కొల్లేరుకు మధ్యగల భూమిని సాగుచేసుకో నివ్వరాదు

ఈ భూమి సాగుచేయటంవల్ల నీటి ప్రవాహానికి ఆటంకంగావుంది.

ఈ చర్యలకు తోడు తమ్మిలేరు ఎర్రకాల్వ మొదలగు వాగులపై రిజర్వాయర్లు నిర్మించాలి

అన్నిటికన్నా ముఖ్యంగా ఉప్పుపేరును వెడల్పు చేసి దాన్ని ఇంకా లోతుగా త్రవ్వించడం చాలాముఖ్యం ఉప్పుపేరు సముద్రంలో కలిసే చోట రెగ్యులేటరు నిర్మించాలి రెగ్యులేటరు మూలంగా కొల్లేరు నీటిని సముద్రంలోనికి పంపుద్వారా తోడించడమూ సముద్రం కొల్లేరులోనికి రాకుండా అరికట్టడం సాధ్యమవుతుంది ఈ విధంగా కొల్లేరు నీటిమట్టాన్ని తగ్గిస్తే అదనంగా రెండులక్షలఎకరాలను సాగులోనికి తీసుకొని రావడానికి వీలవుతుంది.

కీన్యాలో భారతీయుని అక్రమ ప్రవర్తన

దేశంనుండి వెళ్ళిపోవలసినదిగా ఉత్తర్వు

నైరోబి నవంబరు 5

కీన్యాను వీడి నాలుగుగంటల లోపుగా వెళ్ళిపోవాలని భారతీయుడైన ఒక సినిమా థియేటర్ మాజీమేనేజరును కీన్యా ప్రభుత్వం నేటి రాత్రి ఆదేశించింది ఆతనిపేరు శ్రీ కాంతిలాల్ పటేల్

కీన్యా స్వాతంత్ర్య దినోత్సవానికి సంబంధించిన చిత్రాన్ని ప్రదర్శించటానికి శ్రీ పటేల్ నిరాకరించినందున ఈ ఆజ్ఞలు జారీచేశారు.

శ్రీ పటేల్ ఈ విధంగా ప్రవర్తించటం దేశ ప్రతిష్ఠకు భంగకరమని కీన్యా న్యాయశాఖ మంత్రి టామ్‌మొబియా సృష్టీకరించాడు.

విశాలాంధ్ర

కమ్యూనిజం దిశగా సోవియట్ సాగిస్తున్న అప్రతిహత పురోగతి

ప్రావ్దా సంపాదకీయంలో పునరుద్ఘాటన; వెనుకటి మూల విధానాలే కొనసాగుతాయని స్పష్టీకరణ

మాస్కో, నవంబరు 1

"మీకిచ్చింది తీసుకోండి" అనే గత కాలపు అవశేషం ఇప్పుడు నరిపోదని, నాణ్యమైన అందమైన సరకులు కావాలని సోవియట్ ప్రజలు కోరుతున్నారని అట్టి సరకులనుత్పత్తి చేయడం కమ్యూనిజం లక్ష్యంగా ఉండాలని నవంబరు 1 వ తేదీ సంచికలో సంపాదకీయం వ్రాస్తూ ప్రావ్దా పత్రిక స్పష్టం చేసింది ఇరవై ఇరవై ఒకటి ఇరవై రెండవ పార్టీ మహాసభలు 1957 60 మాస్కో ప్రకటనలు రూపొందించిన శాంతి శాంతియుత సహజీవన విధానాలతో ఇక ముందుకూడా సోవియట్ యూనియన్ కట్టుబడి ఉంటుందని కూడా ప్రావ్దా స్పష్టం చేసింది

ప్రావ్దా పత్రికలో 'కమ్యూనిజం నిర్మాణం మహోన్నత పథకం' అనే శీర్షికతో ఒక సంపాదకీయం వెలువడింది.

మూడు సంవత్సరాల క్రితం జరిగిన కమ్యూనిస్టుపార్టీ 22వ మహాసభలో సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం ఆమోదింపబడింది. అదే కమ్యూనిజం నిర్మాణ మహోన్నత పథకమని" ప్రావ్దా పేర్కొన్నది.

"సోవియట్ యూనియన్‌లో కమ్యూనిజం నిర్మించడానికి అవసరమైన భౌతిక-సాంకేతిక పునాదులను సృష్టించడం అనగా సోవియట్ పార్టీ ప్రజల ప్రధాన ఆర్థిక కర్తవ్యాలకు నిష్ఠుర రూప మివ్వడానికి సోవియట్ పార్టీ కార్యక్రమం పూనుకుందని కూడ ప్రావ్దా ఉల్లేఖించింది.

"శక్తివంతమైన పరిశ్రమల నిర్మాణంతో పాటు అపార ఉత్పత్తి శక్తిని కలిగివున్న వ్యవసాయాన్ని ఉన్నతస్థాయికి అభివృద్ధి చేయడం కమ్యూనిజం నిర్మాణానికి అత్యంతావశ్యకమని కూడ ప్రావ్దా వ్రాసింది గత మూడు సంవత్సరాలలోనూ ఈ విషయంలో చాల అభివృద్ధి సాధింపబడిందని కూడ పేర్కొన్నది. తగినంతగా మంచి పదార్థాల తయారులను, ముఖ్యంగా పైపరిశ్రమలో గొప్ప మార్పులను కనిపెట్టడం జరిగింది జాతీయ ఆర్థిక విధానానికి విద్యుచ్ఛక్తినివ్వడం ఎంతో పెరిగింది. రసాయనిక పరిశ్రమ త్వరితగతిని అభివృద్ధి చెందుతోంది.

అంతరిక్ష పరిశోధనల్లో సోవియట్ యూనియన్ సాధించిన మహత్తర విజయాలు శాస్త్రీయ సాంకేతిక అభ్యుదయాన్ని నూతన దశకు తీసుకెళ్ళాయి. ధాన్య సేకరణ ప్రణాళిక ను పూర్తిచేయడంద్వారా వ్యవసాయంలోకూడ కొన్ని విజయాలను సాధించడం జరిగింది."

కమ్యూనిస్టు నిర్మాణంలో తాము సాధించిన విజయాలను వాస్తవికదృష్టితో పరిశీలి చేటప్పుడు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ, సోవియట్ ప్రజలు "తాము ఎదుర్కొంటున్న కష్టాలను, చిక్కులను దూర నిరాకరించడం జరగదు. ఉన్నలోపాలను జాగ్రత్తగా పరిశీలించి, సాధ్యమనే భావమూ యంత్రాంగాన్ని పునర్నిర్మించితీరాలి. రెండు నిర్వహణ సంస్థల్ని విలీనం చేయడమో లేక ఒక నిర్వహణసంస్థను రెండుగా విభజించడమో చేస్తేదాలు అంతా బేషుగా వుంటు దనే భావమూ మనలో ఇంకా వున్నదని పేర్కొనవలసివుంది."

సోవిస్టు ఆర్థికవ్యవస్థ ప్లానింగూ గట్టి శాస్త్రీయ పునాదిపై నెలకొనాలి వివిధ పారిశ్రామిక సంస్థలు స్వతంత్రంగా ఆర్థిక కార్యకలాపాలు సాగించడానికి అవసరమైన అవకాశాలతో పారిశ్రామికప్రజల సృజనాత్మకమైన పూర్వపు విశ్వాసాలుగా పై పై దేదుకూ అవసరమయిన అవకాశాలివ్వాలి ఆర్థికసంబంధమైన దోహదాలను ఆర్థికవ్యవస్థా పద్ధతులను అంటే. జనూ ఖర్చుల లెక్కలు ధరలు వరవడి లాభాలు వీటిని తక్కువగా వినియోగించుకోవడ మెలాగో నేర్చుకోవడం ముఖ్యం.

సరకుల నాణ్యతను బాగా పెంచడమనేది సోవియట్ పరిశ్రమలు నే దెదుర్కొంటున్న ప్రధాన సమస్యలో ఒకటని ప్రావ్దా వ్రాసింది.

సోవియట్ ప్రజల జీవనస్థాయి పెరుగుతూ వున్నందువల్ల మరింత నాణ్యమైన సరకులు కావాలంటున్నారు '

నాణ్యమైన సరుకులు

"మీ కిచ్చింది తీసుకోండి" అనే సూత్రం గతకాలంనాటి అవశేషం ఇది ఇప్పుడు అమల్లోలేదు ఏవో బట్టలు ఏవో దుస్తులు ఏవో కారిపోళ్ళు ఏవో బుట్టీలు బల్లలు ఇస్తే దాలునని ప్రజలు కోరడంలేదు మంచి ఆకర్షణీయమైన అందమైన సరకులు కావాలంటున్నారు

ప్రజల సాంఘికరంగంలో తమ విధులను వాటిని అమలు జరిపించే ప్రత్యేకమైన యంత్రాంగాలు లేకనే నిర్వహించడం ఉమ్మడి శ్రేయస్సుకోసం స్వచ్ఛందంగా పనిచేయడం సర్వసాధారణమైనవిషయంకావడంవీవ్యవస్థలో వుంటుందో అదే కమ్యూనిజం అని లెనిన్ నిర్వచించాడు అని ప్రావ్దా పేర్కొన్నది

నూతన మానవుని దిద్దితీర్చడమనే సమస్య విషయంలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం రెండుఅంశాలను ప్రత్యేకించి చెప్పింది- వస్తూత్పాదక రంగంలో వ్యక్తుల కార్యకలాపాలను అభివృద్ధిపరచడం, వారి కమ్యూనిస్టు ప్రాపంచిక దృక్పథాన్ని దిద్ది తీర్చడం కమ్యూనిస్టు నైతిక లక్షణాలు

మన దేశంలో సోషలిజం సంపూర్ణమైన తుది విజయం సాధించడం వల్ల కలిగిన పరిణామాలను సంగ్రహంగా చెప్పుతూ ప్రావ్దా పార్టీ కార్యక్రమం సోవియట్ రాజ్యాంగ యంత్రాంగ పరిణామాన్నిగూర్చి శాస్త్రీయమైన నిర్ధారణ చేసింది ఇది మొదట గ్రామిక నియంతృత్వ రాజ్యాంగ యంత్రంగా స్థాపితమై ఇప్పుడు కార్మికవర్గం నాయక పాత్ర వహిస్తూవుండే సకల ప్రజల సోవిస్టు రాజ్యాంగ యంత్రంగా యావత్పజల శ్రేయస్సునూ సంకల్పాన్నీ వ్యక్తీకరించే సాధన గా అభివృద్ధిచెందింది ప్రజల రాజ్యాంగ యంత్రాంగాన్ని మన దేశంలో సోవిస్టు నిర్మాణం జరుగుతున్న మునుపటి దశలోవున్న గ్రామిక నియంతృత్వ రాజ్యాంగయంత్రాంగంతో పోల్చి పట్టారు

మొదటిది రెండవదాని విస్తరణే అది చరిత్రగతిలో సహజసిద్ధంగా జరిగింది గ్రామికప్రజలలో విస్తృతమైన ప్రజాస్వామ్యం అభివృద్ధిచెందడంలో ఏర్పడిన ఫలితం గ్రామికపర నియంతృత్వం అరుదులోనే ఈ ప్రధానాంగానికి పునాదులు వేయబడ్డాయి" అని సంపాదకీయ లో ఉట్టాంచారు

'సోవిస్టు ప్రజాస్వామ్య సూత్రాలను అభివృద్ధి చేయటం, సోవిస్టు న్యాయసూత్రాలను అభివృద్ధిగా పాటించడం శాంతి భద్రతల ఉల్లంఘనలను నిర్మూలించటం అత్యంత ప్రధానమైన కర్తవ్యంగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ఎరిగిస్తున్నది కమ్యూనిజానికి పరివర్తన జరగడమ నే వ్యక్తిత్వానికి స్వేచ్ఛ సోవియట్ పౌరుల హక్కులూ అత్యంతంగా అభివృద్ధి చెందడమన్నమాట

సోవియట్ల ప్రేడ్ యూనియన్ కాంసోమాల్ (యువ కమ్యూనిస్టు లీగ్) పాత్రను అభివృద్ధి పరచడానికి వీటిపనిలోని లోపాలను

(మరిగా 6 వ పేజీలో)

కమ్యూనిజంవైపు జైత్ర యాత్ర

నేడు నవంబరు 7 మానవుని తోటి మానవుడు దోచుకుతినే పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను కూలద్రోసి ప్రపంచంలో మొట్టమొదటగా సోషలిస్టు వ్యవస్థను స్థాపించిన సోవియట్ విప్లవం 47 వ వార్షికోత్సవం నేడుజరుగుతున్నది. ఈసందర్భంలో సోవియట్ ప్రజలకు సోవియట్ నాయకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

గత 47 ఏండ్లలో సోవియట్ యూనియన్ అన్ని రంగాలలోనూ అద్భుతంగా పురోగమించింది జార్ పరిపాలనలో ఆర్థికంగా ఎంతో వెనుకబడివున్న రష్యా నేడు పారిశ్రామిక శాస్త్రవృద్ధిలో ప్రపంచంలో రెండో దేశంగా రూపొందింది

సోవియట్ యూనియన్ సోషలిస్టు దళను జయప్రదంగా పూర్తి చేసి, కమ్యూనిస్టు సమాజ స్థాపనవైపు పురోగమిస్తున్నది సోవియట్ ప్రజలందరికీ తిండి, గుడ్డ, విద్య ఉద్యోగ వసతి, వృద్ధాప్యంలో భద్రత వంటి కనీస సౌకర్యాలను కల్పించటమేకాదు పని గంటలను తగ్గిస్తూ, వైద్య విద్యా సౌకర్యాలను పెంపుచేస్తూ ప్రజలందరి, భౌతిక మానసిక అభివృద్ధికి అవసరమైన సర్వ సౌకర్యాలను సోవియట్ ప్రభుత్వం కలిగిస్తున్నది

ఒక్క 1963 లోనే, ఆధునిక సౌకర్యాలతో కూడిన 20 లక్షల గృహాలు సోవియట్ లో నిర్మించబడ్డాయి 1954-63 సంవత్సరాల మధ్య సుమారు 10 కోట్ల మంది పౌరులు, అంటే సోవియట్ జనాభాలో దాదాపుసగంమంది, కొత్తగృహాలలో ప్రవేశించటమో, పాత గృహాలను మరమ్మతు చేసుకోవటమో జరిగింది

ఈసంవత్సరం సోవియట్ యూనియన్‌లోని మొత్తం ఉద్యోగులలో పాలికభాగం ప్రజల జీతాలు సగటున 21 శాతం పెరగాయి జీతాలు కాక, ప్రతి సోవియట్ పౌరుడు సగటున 170 రూబుల్సు (సుమారు రు 850 లు) విలువైన ప్రజోపయోగ సౌకర్యాలు పొందుతున్నాడు 1980 నాటికి ఈ నిధుల ద్వారా ప్రజలకు లభించే ఆదాయం, జీతాలద్వారా ప్రజలు సంపాదించే ఆదాయంలో సగం ఉంటుందని అంచనా. అప్పుడు ఇండ్ల అద్దెలుండవు. సంపలలోనూ, కంపెనీలలోనూ, సమష్టి వ్యవసాయ కేంద్రాలలోనూ భోజనాలు, ప్రయాణ ఖర్చులు, మరికొన్ని ఖర్చులు ఉచితం అవుతాయి

పెట్టుబడిదారీ వ్యవస్థలో అగ్రశ్రేణిలో ఉన్న అమెరికాలో సంపద ఒక వైపున పెరుగుతుండగా, నిరుద్యోగులసంఖ్య మరొకవైపున పెరుగుతున్నది తద్విరుద్ధంగా సోవియట్ యూనియన్‌లోనూ సంపద యావత్తూ ప్రజలందరికీ అందుబాటులోకి వస్తున్నది

ఇదే సోషలిస్టు వ్యవస్థ ఆధిక్యత ఈ ఆధిక్యతవలననే సోషలిజం, వేరు యూనిక్ ప్రపంచ ప్రజలకు, ముఖ్యంగా భారత దేశం వంటి బడుగుదేశాల ప్రజలకు ఆదర్శంగా రూపొందుతున్నది

కమ్యూనిజం నిర్మాణంలో విజయాలు సాధించిన ఫలితంగా సోవియటు యూనియన్ రాజ్యాంగ వ్యవస్థలోనూ మార్పులు వచ్చాయి కార్మిక కర్షక ప్రజల ప్రభుత్వంగా ఉన్న సోవియట్ రాజ్యాంగం, నేడు యావత్ ప్రజల ప్రభుత్వంగా రూపొందింది వర్గ విభేదాలు అంతరించి, వర్గరహితసమాజమైన కమ్యూనిజంవైపు సోవియటు పురోగమిస్తున్నది

రెండో ప్రపంచ యుద్ధకాలంలో హిట్లర్ ఫాసిస్టు దాడికి సోవియట్ గురికాకుండా ఉంటే బహుశా ఈ పరిణామం మరింత త్వరగా సాగేదేమో! 1941-45 సంవత్సరాలలో, హిట్లర్ దాడి ఫలితంగా, సోవియట్ అపారమైన నష్టాన్ని పొందింది 1 కోటి మంది సోవియటు పౌరులు మరణించడమో గాయపడటమో జరిగింది తమరక్తం చిందించి హిట్లర్‌ను ప్రతిఘటించి, ఫాసిజాన్ని నేలమట్టం చేసిన సోవియట్ ప్రజల వీరత్వం ప్రపంచ ప్రజలందరినీ ఆశ్చర్యచకితులనుచేసింది

ఫాసిజం వినాశనంతో మొత్తం సామ్రాజ్యవాద వ్యవస్థ ప్రపంచ వ్యాపితంగా బలహీన పడ్డది రెండో ప్రపంచ యుద్ధానంతరం, తూర్పు యూరప్ దేశాలలోనూ చైనా ఉత్తర కొరియా ఉత్తర వియత్నాంలోనూ సోషలిస్టు విప్లవాలు జయప్రదమైనాయి ఇండియా ఇండోనేషియా, బర్మా, సింహళం వంటి ఆసియా దేశాలు పెక్కు ఆఫ్రికా దేశాలు స్వతంత్రం పొందాయి జాతీయ విమోచనోద్యమం అప్రతిహతంగా ముందుకు సాగుతున్నది

జాతీయ విమోచనోద్యమాలకు అండదండలు చేకూర్చుటం సోవియట్ విధానాలలోని కీలకాంశం అల్జీర్స్ విముక్తి పోరాటానికి మలేషియాలోని సామ్రాజ్యవాద కుట్రలకు వ్యతిరేకంగా ఇండొనేషియాకు, అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా క్యూబాకు అలాగే అనేక ఆసియా ఆఫ్రికా దేశాలకు సోవియట్ యూనియన్ చేసిన సహాయాన్ని ఈ సందర్భంలో గుర్తుచేసుకోవటం అవసరం

1956 లో సూయజ్‌పై బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దాడిని నిలుపుచేయటంలోనూ, ఇటీవల సైప్రస్ స్వాతంత్రానికి సామ్రాజ్యవాదులు తలపెట్టిన విహారాన్ని నిరోధించటంలోనూ, సోవియట్ యూనియన్ నిర్వహించిన నిర్ణయాత్మక పాత్రను ఎవరూ మరచిపోలేరు

నూతనంగా స్వాతంత్ర్యంపొందిన దేశాలు స్వతంత్ర ఆర్థిక విధానాన్ని నిర్మించుకొనటం ద్వారా సామ్రాజ్య ఆర్థిక కాగిలి నుండి ఆ దేశాలు బైటపడతాయని,అమేరకు సామ్రాజ్యవాదం బలహీన పడుతుందనే దూరదృష్టితో ఈజిప్టు ఐర్లా, భారత దేశం వంటి కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలకు సోవియట్ అపారమైన సహాయం చేసింది, చేస్తున్నది కీలకమైన నూనె, ఉక్కు, యంత్రపరికరపరిశ్రమల నిర్మాణానికిగాను భారత దేశానికి సోవియట్ చేస్తున్న సహాయాన్ని ఈ సందర్భంలో భారత ప్రజలు గుర్తు చేసుకుంటారు

మూడో ప్రపంచ యుద్ధనివారణకు సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణకు, అణ్వస్త్రాల పాటవ పరీక్షల నిషేధానికి సోవియట్ ఎనలేని కృషి చేసింది మాస్కో అణ్వస్త్ర పాక్షిక నిషేధ ఒప్పందం ఈ కృషిలో ఒక ముఖ్యఘట్టం

విభిన్న సాంఘిక వ్యవస్థలుగల దేశాలమధ్య శాంతియుత సహజీవనం సాధ్యమనే సూత్రాన్ని ప్రతిపాదించి తన విదేశాంగ విధానానికంతా ఆ సూత్రాన్ని ప్రాతిపదికగా చేసుకోవటం ద్వారా సోవియట్ యూనియన్ నవ ప్రపంచ నిర్మాణానికి పునాదులు వేసింది

విజ్ఞానశాస్త్రంలో ముఖ్యంగా రోదసీ పరిశోధన కృషిలో సోవియట్ సాధించిన అఖండ విజయాలను ఈ సందర్భంలో విస్మరించలేము రోదసిలోనికి మొదటి యాత్రికుని జయప్రదంగా పంపగలిగిన ఘనతతో పాటు, ముగ్గురు యాత్రికులను ఒకే సారి పంపే సామర్థ్యంలో కూడా తానే అగ్రగామినని సోవియట్ నిరూపించుకున్నది.

కమ్యూనిజం నిర్మాణంవైపు ముందుకు పొగుతున్న సోవియట్ యూనియన్ తన ఆర్థిక అదర్శాలద్వారా మొత్తం ప్రపంచ పరిణామంపైన, ముఖ్యంగా వెనుకబడిన దేశాల ఆర్థికాభివృద్ధిపైనా గణనీయమైన, నిర్ణయాత్మకమైన ప్రభావాన్ని కలిగిస్తున్నది

సోవియట్ నాయకత్వంలో ఇటీవల వచ్చిన మార్పుల ఫలితంగా సోవియట్ మూల విధానాలలో మార్పు రానున్నట్లు బూర్జువావర్గాలు విపరీతమైన దుష్ప్రచారం చేశాయి కాని ఆ దుష్ప్రచారం అంతా అభూతకల్పన మాత్రమేనని అవరణే రుజువు చేస్తున్నది

ఇరవై, ఇరవై ఒకటి, ఇరవై రెండు పార్టీ మహాసభల్లో రూపొందించిన విధానాలకు కటుబడే శామిక ముందు కూడా వ్యవహరించగలమని సోవియట్ నాయకులు పదే పదే స్పష్టం చేశారు నిజానికి ఆ విధానాలను మరింత శక్తివంతంగా సక్రమమైన పద్ధతులద్వారా, ముందుకు తీసుకు పోవటానికే. సోవియట్ నాయకత్వంలో ఇటీవల వచ్చిన మార్పులుద్దేశించ బడ్డాయని, రోజు రోజుకూ స్పష్ట మౌతున్నది.

1957-1960 మాస్కో ప్రకటనలు చేకూర్చిన అవగాహన, వివిధ కమ్యూనిస్టుపార్టీలు, సమాన హోదాకలిగిన స్వతంత్ర పార్టీలనే గుర్తింపు - ఈ ప్రాతిపదికలపైన సోషలిస్టు దేశాల మధ్య కమ్యూనిస్టు ఉద్యమం మధ్య ఐక్యతకు సోవియట్ పార్టీ కృషి చేస్తున్నది

మొదట్లో చిన్న పొరబాటుగా ప్రారంభమై పోను పోను విస్తరించే పోల్గా, గంగానదుల ప్రవాహంవలెనే సోవియట్ భారత దేశాల మైత్రి శాశ్వతమూ అఖండమూ కాగలదన్న ఆశాభావాన్ని సోవియట్ అధ్యక్షుడు మికోయాన్, ఈ మధ్యనే సోవియట్ సందర్శించిన రాష్ట్రపతి రాధాకృష్ణన్ గారవార్థం ప్రసంగించిన సభలో వ్యక్తం చేశారు

భారత ప్రజలందరూ అదే ఆశాభావాన్ని కలిగి ఉన్నారు సోవియట్ భారత దేశాలమైత్రి చిరస్థాయి కావాలనని, ఈ మైత్రి ప్రపంచ శాంతి సంరక్షణకు దోహదకరం కాగలదనీ భారత ప్రజలు మనసారా వాంఛిస్తున్నారు.

రైతాంగాన్ని ఘోరంగా దోపిడీ చేస్తున్న వ్యాపారులు

మెదక్ జిల్లాలో అతిస్వల్ప ధరకు ధాన్యం కాజేస్తున్నారని శ్రీ గౌడ్ ప్రకటన

హైదరాబాద్ నవంబరు 5

ప్రభుత్వం ఆహార ధాన్యాలకు గరిష్టధరలు నిర్ణయించి కనిష్ట ధరలు నిర్ణయించకపోవటం వల్ల వ్యాపారులేక్కువ అప్పులతో ధాన్యం వ్యాపారులు మెదక్ తదితర జిల్లాలలో రైతాంగంవద్దనుండి అతి తక్కువ ధరకు ధాన్యంకొంటున్నారనినిజాంకి రైతాంగాన్ని ఘోరంగా దోపిడీ చేస్తున్నారని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీ రాజబహదూర్‌గౌడ్ నేడొక ప్రకటన చేసారు.

అందువల్ల వెంటనే కనిష్ట ధరనుకూడా ప్రభుత్వం ప్రకటించాలని ఆయన కోరారు లారీపేజీ నడుపుతున్న వ్యాపారవర్గాల దుర్దాహారికి గురికాకు డా రైతుల్ని కాపాడాలంటే ఈ చర్య అవసరమని ఆయన అన్నారు మెదక్ తదితర కేంద్రాలనుండి అందోళనకర మయిన వార్తలు పార్టీ కార్యాలయానికి చేరుతున్నాయని చెప్పారు

ఆయన ప్రకటనలో ఇంకా యిలావుంది

ప్రభుత్వం గరిష్ట ధరనే నిర్ణయించిందిగాని కనిష్ట ధర నిర్ణయించలేదు పలితంగా సంఘంగా ఏర్పడ్డ వర్తకులు అతి తక్కువధరకు రైతులదగ్గరనుండి ధాన్యాన్ని కాజేస్తున్నారు

క్వింటాల్ ధర 36 రూ॥ లు అని నిర్ణయించిన ధాన్యాన్ని 23 రూపాయ కొ టున్నారు ఈ మోసమైన దోపిడీకి దాన్యర వసూలవలసింది ప్రభుత్వమే ఈ వ్యాపారులే ఇచ్చే ధాన్యాన్ని వచ్చే ఫిబ్రవరిలో క్వింటాల్‌కు 40 రూ॥ లకు తక్కువఅమ్మరు " (పి పి)

మద్రాసును బియ్యం ఎగుమతి

శ్రీబలరామిరెడ్డి వివరణ

మద్రాసు నవంబరు 5

నవంబరు 15 తరువాత మద్రాసు రాష్ట్రానికి ఎన్నిటన్నుల బియ్యం కావాలన్నదుపటికి నష్టమ్ చేయగలమని రాష్ట్ర శ్రీ ఎ బలరామిరెడ్డి నేడిక్కడవత్రికా విలేకరులకు తెలియచేశారు.

ఈ సంవత్సరం దాదాపు 6½ లక్షటన్నుల బియ్యాన్ని ఆంధ్ర నుండి చేసుకుని అయన అన్నారు ఈ సంవత్సరాంతంలోపల మరో 50 వేల టన్నులను ఎగుమతి చేయవలసి ఉన్నదని నేడు ఆయన తెలియచేశారు

నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణ అప్పుకు రూ॥ 13 కోట్లను కేంద్రం అడ్వాన్సుగా ఇచ్చిందని దీనివల్ల 5 6 లక్షల ఎకరాలు అదనంగా సాగవచ్చునని శ్రీ బలరామిరెడ్డి అన్నారు.

పాకిస్తాన్‌కు ఎక్కువ అప్పు యివ్వడానికి చైనా సంసిద్ధత

కరాచీ నవంబరు 5

పాకిస్తాన్‌కు మొదట యివ్వదలచిన 60 లక్షల డాలర్లను ఇంకా పెంచడానికి చైనా సంసిద్ధ గా ఉందని పాకిస్తాన్ ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు హవన్ ఇక్కడ తెలియజేశారు ఇటీవల చాసన్ చైనావెళ్ళినప్పుడు ఈ 60 లక్షల డాలర్లను వినియోగించుకునే విషయమై ప్రతిపాదనలను అందజేశారు

కాగజ్‌నగర్ పట్టణ కమ్యూనిస్టు మహాసభ

కాగజ్‌నగర్ నవంబరు 5

'ఆదిలాబాదుజిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో దాదాపు 2 సంవత్సరములనుండి స్పెషల్ ఆఫీసర్ వున్నాడు. కాన ఇంతవరకు మున్సిపల్ ఎన్నికలు జరుపక వ్యాపారస్తులు కాంగ్రెసువారు, అధికారులు ఏకమై ప్రజలకు తెలుపకుండా తామ కమిటీని ఏర్పరచినామని చెప్పటం ఇప్పటి ప్రజలను ఉద్రిక్తులను చేయుచున్నది ప్రజలకు తెలుపకుండా రహస్యంగా ఏర్పరచిన ఈ కమిటీని రద్దు పరచి లొందరలో పట్టణ ముప్సిపల్ ఎన్నికలజరిపించాలి' అని నవంబర్ 13 తేదీన కాగజ్‌నగర్‌లో జరిగిన పట్టణ కమ్యూనిస్టు మహాసభ తీర్మానించింది. ఈ మహాసభకు 6 గురు మహిళా సభ్యులతో కలిసి మొత్తం 30 మంది పార్టీ సభ్యులు ప్రతినిధులుగా హాజరైనారు సభకు శ్రీ యం తిరుపతిరావుగారు అధ్యక్షత వహించారు. సభలో ఆదిలాబాదు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. గంగారాం పాల్గొన్నారు.

సభవారుపార్టీముసాయిదాకార్యక్రమములను గురించి చర్చించారు

ప్రజల విద్యాసౌకర్యతల దృష్ట్యా అన్ని జిల్లాలకంటే ఆదిలాబాదు జిల్లా చాలా వెనుకబడినది కార్మిక కేంద్రమైన ఈ పట్టణంలో 38 వేల ప్రజలకలదు నిత్యావసరవస్తుధరలు, ఆహార పదార్థాల ధరలు దినదినానికి పెరిగిపోవడం చేత అసలే ఇప్పటి కార్మికులకు బ్రతుకు కష్టంగా వుంది పైగా రోజువారీ పని చేసేవారికి డబ్బుచేతిలో ఉంచుకొని ప్రొద్దస్తమానం కళ్ళలో నిలబడ్డా నిత్యం దొరకడం లేదు, గ్రామాల్లో పట్టణాల్లో ఆహారకమిటీలు ఏర్పరచి ఆహార ధాన్యాలను అమ్మించే అధికారం వాటికి యివ్వాలి' అని సభవారు తీర్మానించారు. రేషన్ కార్డులు యివ్వాలనే పట్టణ కమ్యూనిస్టుపార్టీ డిమాండు పరిష్కరించవలసినదని ప్రభుత్వం గుర్తించి రేషన్ కార్డులు పంచుతున్నందులకు సభవారు సంతృప్తిని ప్రకటించారు

జిల్లాపరిషత్ విధులనుండి, సమితి విధుల నుండి విద్యుద్శక్తి విస్తృతికి చెరువుల నిర్మాణమునకు పూనుకొని ప్రజల సౌకర్యములకై రవాణా రోడ్డులుకూడా వేయించవలసినని మరొక తీర్మానం చేశారు

తర్వాత పట్టణ కమిటీని 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు కార్యదర్శిగా శ్రీ యం తిరుపతిరావు సహాయ కార్యదర్శులుగా శ్రీ జి. మొండి శ్రీ వి యం. రామయ్య కోశాధికారిగా శ్రీ కె యన్, నుబ్బన్న ఎన్నికయినారు.

పెద్దపల్లి మున్సిపల్ వర్కర్సు యూనియన్

పెద్దపల్లి నవంబరు 5

కరీం నగరంజిల్లా పెద్దపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం ఈనెల 1 న ఏ ఎస్ నంబయ్యగారి అధ్యక్షతన జరిగింది జిల్లాలోని వివిధ పట్టణాల మున్సిపల్ వర్కర్ల సమస్యలను అర్థం చేసుకొనుటకు జిల్లా మున్సిపల్ కార్మికుల ప్రతినిధుల సమావేశాన్ని పెద్దపల్లిలో జరుపుటకు నిర్ణయించారు

18 వేలకు పైగా జనాభా కలిగిన పెద్దపల్లి పట్టణంలో చౌక దుకాణం ఒకటియైనా లేదని, మున్సిపల్ పనివారల ఇబ్బందిని గమనించి చౌక డిపోల ద్వారా నిత్యం దొరుకుటకు ప్రత్యేక సౌకర్యం కలిగించాలని, మున్సిపల్ కార్మికులకు ఇండ్లవసతి సౌకర్యములు కలిగించాలని చెప్పుట నూనె, సబ్బులు సక్రమంగా అందించాలని కోరుతూ తీర్మానించారు.

కిరుబురు ఇనుప గనుల త్రవ్వకం

నవంబరు 12 నుండి ప్రారంభం

న్యూఢిల్లీ నవంబరు 5

ఒరిస్సా, బీహార్ సరిహద్దులోని కిరుబురు ఇనుపగనులకు నవంబరు 12 వ తేదీన ఉప రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ ప్రారంభోత్సవం చేస్తారు

రూర్కెలాకు అగ్నేయంగావున్న ఈ గనుల త్రవ్వకం పథకానికి రూ 11 22 కోట్లు ఖర్చవుతుంది.

1953 మార్చిలో వచ్చిన జపాన్ ఉక్కు పరిశ్రమల ప్రతినిధి వర్గానికి భారతదేశానికి మధ్య కుదిరిన ఒడంబడిక క్రింద ఈ పథకం చేపట్టారు

1964 నుండి ఈ గనులనుండి తీసిన ముడి యినుమును ఏటా 20 లక్షల టన్నులు జపాన్ ఉక్కు మిల్లులకు ఇవ్వవలసి వుంది.

ఈ పథకం క్రింద కిరుబురు గనుల వద్ద నుండి విశాఖపట్నం రేవుకు ఒక రైల్వే లైను వేస్తారు.

ఈ ప్రాజెక్టు అభివృద్ధి కార్యక్రమాన్ని జాతీయ గనుల అభివృద్ధి కార్పొరేషన్ చూస్తుంది

పర్మిట్ల శాఖగా మారిన పరిశ్రమల శాఖ

స్టెయిన్‌లెస్ స్టీలు మొదలు పోకచెక్కలు వరకు జరుగుతున్న కుంభకోణాలు

హైదరాబాద్ నవంబరు 4

మన రాష్ట్రంలో స్టెయిన్‌లెస్‌స్టీల్ పరిశ్రమ యూనిట్లు సుమారు 109 నమోదై వున్నవి ఇవన్నీ వివిధ రకాల వస్తువులను ఉత్పత్తి చేస్తున్నప్పటికీ లెక్క ప్రకారం 5-6 మాత్రమే పాత్ర సామాగ్రి చేసేవి మిగతావన్నీ శస్త్రచికిత్స పరికరాలను తయారు చేస్తున్నవట దేశంలో యింత చక్కటి సాంకేతిక పరిజ్ఞానమూ, పారిశ్రామిక దక్షతవున్నా, భారత ప్రభుత్వంమాత్రం శస్త్ర పరికరాల ఉత్పత్తి కోసం మద్రాసులో సోవియట్ యూనియన్ సహాయంతో ఒక ఫ్యాక్టరీ కట్టింది

కిట్టనివారు యిదంతా ఒక పెద్ద కుంభకోణమంటారు స్టెయిన్‌లెస్‌స్టీల్ కోటాదారులు, టన్నుకు రు 15 వేల లాభంతో పర్మిట్లు అమ్ముకుంటున్నారనే వాదు కూడా వుంది

నిజమేమో మన రాష్ట్ర పరిశ్రమల మంత్రిగారికే తెలియాలి ఆయనకు తెలిసివుండకపోతే యీ పర్మిట్ల వ్యవహారంపై దర్యాప్తు జరిపించడానికైనా సిద్ధపడాలి

రాష్ట్రంలో యీ పరిశ్రమ యెంత అభివృద్ధి చెందిందో ముందే మనవిచేశాను స్టీల్ సామాగ్రి తయారుచేసే 109 యూనిట్లలో 45 అంటనగరాల్లోనే వున్నవి. నెల్లూరుజిల్లాలో 22, గుంటూరు జిల్లాలో 10 విజయవాడలో 10, కర్నూల్‌లో 5, చిత్తూరులో 5 మిగతాజిల్లాల్లో తక్కినవి వున్నట్లు ప్రభుత్వరికార్డుల దాఖలా వుంది.

పరిశ్రమలశాఖ దాగుడుమూతలు

ఏ ప్రభుత్వశాఖవారికైనాసరే తమ యిష్టంలేక మేలుచేయాలని బుద్ధిపుడితేదాలు అందుకు రూల్సు రెగ్యులేషన్లూ యేమీ అడ్డురావు తమశాఖల నియమ నిబంధనలతో వాడు దాగుడుమూతలాడగలరు

బంగారంకంటే కూడా మిన్నగా ఎంచుకునే స్టెయిన్‌లెస్‌స్టీల్‌కోటాలు పర్మిట్ల విషయంపై శాసనసభలో ఆ మధ్యదాకా ఆరోపణలు వచ్చాయి ఆ ఆరోపణలకు సమాధానగా పరిశ్రమల మంత్రి కోటాలిచ్చే విషయంపై ఒక విధాన ప్రకటనచేశారు అవసరమైన యంత్రాలు అన్నీవుండి ఉత్పత్తి ప్రారంభించి పనిచేస్తున్న యూనిట్లకు మాత్రమే కోటా యివ్వడం జరుగుతుంద, ఆయన చెప్పారు, రెండు సంవత్సరాలుగా లైసెన్సులు న్నా ఉత్పత్తి ప్రారంభించని లైసెన్సుదారులకు కోటాలు యిచ్చేవి లేదన్నారు ఆయా యూనిట్ల ఉత్పత్తి ప్రోమతకు జర్జీ కోటాల కేటాయింపు జరుగుతుందనీ చెప్పారు. స్థూలమైన యీ విధానం పరిధిలోకి కోటాలిచ్చేటందుకు, పరిశ్రమలశాఖ జాబితాలు రైజిస్టర్లతో ఒక అవసంపం ఏర్పాటుచేశారు

ఈ అవ సంపం స్థూలంగా ప్రకటిత విధానానికి కట్టుబడి పనిప్రారంభించింది వారిపైన పర్మిటుదార్లనుండి అన్నిరకాల తిప్పలవచ్చాయి కోటాల కేటాయింపుకు, ఆయా యూనిట్లను స్వయంగా చూచి వునర్నిర్ణయించాలని వారు నిర్ణయానికి రాక తీరలేదు.

ఈ ప్రత్యక్ష పరిశీలనానంతరం యిద్దరు శాఖాంటు రైజిస్ట్రర్లు తాము పూర్వం నిర్ణయించిన కోటాలను మార్చాలన్నారు మిగతా వారు వ్యతిరేకించారు. అంతటితో ఆ అవసంపం పనిలో ప్రతిష్టంభన ఏర్పడింది. ఇంతలోకే శెలవులో వున్

అక్టోబరు సోషలిస్టు విప్లవం



వోల్గాగ్రాడ్‌లోని జెర్జిన్‌స్కీ ట్రాక్టర్ కర్మాగారం

సోవియట్ విప్లవ సారథి లెనిన్

నలభైఏడవ వార్షికోత్సవం



సైబీరియాలోని ఒక గ్రామంలో లెనిన్ ప్రభుత్వ క్షేత్రంలోని పంట నూర్చిడి యంత్రాలు

మానవ చరిత్రలో మొదటి మహాతాధ్యాయం అక్టోబరు విప్లవం

విశాల విశ్వంపై రష్యన్ విప్లవ ప్రభావం

1917 అక్టోబరులో రష్యన్ కార్మిక వర్గమూ రైతాంగమూ తీసుకువచ్చిన విప్లవానికి అంతకు పూర్వం జరిగిన ఇతర విప్లవాలకూ ప్రధానమైన వ్యత్యాసం వుంది ఆ విప్లవం మానవుడు కోటి మానవునిపై సాగించే దోపిడీనంతనీ రద్దుచేసింది. సోషలిస్టు సమాజ నిర్మాణాన్ని ఆరంభించింది పూర్తిగా కొత్తరకమైన రాజ్యాంగాన్ని, సోవియట్‌సోషలిస్టు రాజ్యాంగాన్ని నెలకొల్పింది మార్క్సు ఎంగెల్సులచే శాస్త్రీయంగా వివరింపబడిన సోషలిస్టు [illegible] ఇప్పుడు [illegible] లో 8 వ వంతున్న దేశంలో అమలు జరుపబడుతోంది

ఈనాడు ప్రపంచంలో రోజురోజుకీ ఎక్కువ మంది ప్రజలు, సోషలిజం ఎలా ఉద్భవించిందో 1947 అక్టోబరులో రష్యన్ విప్లవం ఎలాకొనసాగింపబడిందో మరింత వివరంగా తెలుసుకోవలని అభిలషించడం సహజం

అతి బలహీనమైన లింకు

ఆ రోజులలో, కమ్యూనిజంకోసం పోరాడే వారిలో చాలా కొద్దిమంది మాత్రమే ఒకే ఒక దేశంలో సోషలిస్టు విప్లవం విజయం పొందగలదని నమ్మేవారు. మార్క్సుకూడా, పెట్టుబడి ఎధానానికి వ్యతిరేకంగా ప్రముఖ స్థానాన్ని ఆక్రమించిన దేశాలలోని కార్మిక వరమంతా కలసి సమిష్టిదర్శ తీసుకొన్నప్పుడే విప్లవం విజయవంతం కాగలదని భావించాడు. అయినప్పటికీ వ్లాదిమిర్ లెనిన్ సామ్రాజ్యవాద శకంలో వాణిజ్య జీవనంలో నున్న కొత్త ప్రత్యేక లక్షణాలను సూత్రీకరించి ఒకే దేశంలో విప్లవం విజయం పొందడానికి అవకాశం వుందని, యూరపియన్ దేశాలకంటే ఆర్థికంగా వెనుకబడివున్న రష్యాలాంటిదేశంలో సహితం అది విజయవంతం కావడానికి అవకాశం వుందని నిర్ణయానికి వచ్చాడు

పెట్టుబడిదారీ విధానపు పరిణామంలోనున్న ఏగుడుదిగుడు స్వభావం యుద్ధాలకు దారితీసిందని, దాని సాధారణ సంక్షుభిత అతి బలహీనమైనచోట గండికొట్టడం సాధ్యమవుతుందని లెనిన్ రుజువు చేశాడు

మొదటి ప్రపంచయుద్ధం మూలంగా ప్రజలు విక్కువచాంపింపబడి, వర్గపైరుధ్యాలు బయటపడేటంతగా తీవ్రమైన రష్యాయే సరిగ్గా, ఆ సామ్రాజ్య వాదపు మొత్తం గొలుసులో అతి బలహీనమైన కొక్కెముఅని రుజువు అయింది

సంఘటితమైన సోవియట్లు

రష్యన్ బూర్జువావర్గం యుద్ధంలో బాగా బురుక్కుంది. ఈ లోగా 1905 బూర్జువా ప్రజాస్వామిక విప్లవంలోనూ, 1917 ఫిబ్రవరి విప్లవంలోనూ, విస్తృతమైన తర్పీదు పొందిన కార్మికవర్గం, పెట్టుబడిదారుల మీద తన వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రజలకు నాయకత్వం వహించగల స్థితిలోను, అధికారాన్ని తన చేతులలోకి తీసుకోగలిగిన స్థితిలోను వుంది అంతేగాక అది దాదాపు సంఘటితమై వుంది రాబువగల విప్లవాత్మకమయిన తన స్వంత పార్టీయైన కమ్యూనిస్టుపార్టీ దానికి వుంది ఇవన్నీ కూడా రష్యాలో సోషలిస్టు విప్లవాన్ని సంభవపరచడంలో గాక తప్పనిసరి అయేటట్లుకూడా చేశాయి ప్రజలను అధికారంలో వుండడానికి తాను చేయగలిగినదంతా లెనిన్నిష్ట పార్టీ చేసింది దౌర్జన్యానికి అనవసర రక్తపాతానికి వ్యతిరేకంగా వున్న బోల్షివిక్కులు యీ అశయాన్ని కార్మికుల సోవియట్లద్వారాను, సైనికుల ప్రతినిధుల ద్వారాను శాంతియుతంగా పాలించడానికి ప్రయత్నించాడు ఈ సోవియట్లు ప్రజాధికారాన్ని నిర్వహించే సంఘాలనేకాక 1905 విప్లవంలోనే జనసామాన్యం మనస్సులలో ప్రవేశించింది, 1917 ఫిబ్రవరిలో జారు [illegible] ఇవి తిరిగి నెలకొల్పబడ్డాయి

అయినప్పటికీ అప్పుడు బూర్జువావర్గం, విప్లవాన్ని తీసుకు వచ్చి సోవియట్లను ఏర్పాటు చేసిన సైనిక దుస్తులలోవున్న కార్మికులను

> '1917 లో జరిగిన మహత్తర అక్టోబరు విప్లవం. ఆఫ్రికా సమస్యల పరిష్కారానికి ఒక మార్గాన్ని చూపించింది అందుచేతనే మా కార్మిక కుల తరపున, కర్షకుల తరపున మేధావుల తరపున, మాలీ రిపబ్లిక్‌లో స్వాతంత్ర్యాన్ని బలపర్చే వారందరి తరపున మహా పురుషుడైన లెనిన్‌కు హృదయపూర్వక గౌరవాభివందనములు తెల్పడం నా విధియని భావిస్తున్నాను.
>
> —మాలీ ప్రెసిడెంటు
> మోడిబాకైటా

కర్షకులను మైనం చేయగల్గింది దీనికి కారణం కమ్యూనిస్టులలో అధిక సంఖ్యాకులు, కమ్యూనిష్టుపార్టీ నాయకులు ప్రవాసంలోగాని, యుద్ధరంగంలోగాని వుండిపోవడం లెనిన్ ప్రవాసంలో వున్నారు ఫిబ్రవరి విప్లవంలో ప్రజలుబోల్షివిక్ వివాదాల వెనుక పోగైనప్పటికీ, బూర్జువా వర్గపు అనుచరులైన చిల్లర వ్యక్తులు కొందరు సోవియట్లలో నాయకత్వాన్ని కైవశం చేసుకోగల్గారు. పాతంత్రాన్ని సోవర భావాన్ని నెలకొల్పుతామనే తియ్యని వాగ్దానాలతో ప్రజలను మోసపుచ్చుతూ వారు తాత్వంగా, దేశంలో పెట్టుబడిదారీ - భూస్వామ్య పరిపాలనను సుస్థిరం చేయడంలో అనక్తి కలిగి వున్నారు.

తాత్కాలిక ప్రభుత్వం

పెద్ద బూర్జువా పార్టీలు, తమ స్వంత తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి యీ పరిస్థితిని అవకాశంగా తీసుకున్నాయి

ఆ విధంగా 1917 ఫిబ్రవరి విప్లవంరష్యాలో ద్వంద్వ అధికార పరిస్థితిని తీసుకు వచ్చింది అంతేగాక, ఫిబ్రవరి విప్లవానికి పూర్వమే గొప్ప దట్టబడ్డమైన అవకాశాలను కలిగివున్న బూర్జువా వర్గం, ఒక బలమైన ప్రభుత్వ యంత్రాంగాన్ని తయారుచేయగల్గి వుంటే తలోగా, జారుచక్రవర్తి నిరంకుశ పరిపాలన నుండి విముక్తులై సంతుకు ఎంతో సంతోషంతో వున్న కార్మిక కర్షక జనసామాన్యం, వారికి తెలియకుండానే యీ తాత్కాలిక ప్రభుత్వాన్ని నమ్మారు అది విప్లవంచేతనే నెలకొల్పబడిన ప్రభుత్వం అని భావించాడు దీనికి విప్లవం జరిగిన తరువాతకూడ యీ బూర్జువా తాత్కాలిక ప్రభుత్వం పాత వ్యవస్థనే కాపాడుకోవడంతో యీవిశ్వాసం క్రమక్రమంగా తొలగిపోయింది. వారు పెద్ద పెద్ద దూస్వాములను తమ ఎస్టేట్లను వుంచుకోనిచ్చారు పెట్టుబడిదార్లను వారి ఫ్యాక్టరీలను, మిల్లులను అప్పటి పెట్టుబడిదార్లు జారుచక్రవర్తి కాలంలో అనుకూలంగా వున్నారు అవసరమయినంత మేరకు యుద్ధాన్ని ఆపే ఉద్దేశం బూర్జువా వరానికి కొంచెం కూడా లేకపోయినందుకు ప్రజలు అత్యంత కోపోద్రిక్తులై వున్నారు ఫిబ్రవరి విప్లవం ఏమార్పులనూ ప్రవేశపెట్టలేదని లెనిన్ నిర్మించిన పార్టీయే తమకు స్వాతంత్ర్యాన్ని భూమిని శాంతిని ప్రసాదించగలదని రోజురోజుకీ వారు ఎక్కువ స్పష్టంగా గుర్తించసాగారు పెట్రోగ్రాడ్‌లో నున్న అత్యంత విప్లవ స్వభావులైన శ్రామిక ప్రజలు సోవియట్లలో నాయకత్వ స్థానాలలో వున్న చాలామంది రాజీపడ్డవారిని తోసిపారేశారు. వారి స్థానంలో లెనిన్‌సహచరులూ కైదునుండి, ప్రవాసాలనుండి తిరిగివచ్చినవారూ అయిన బోల్షివిక్కులని ఎన్నుకున్నారు, కొన్ని ఇతర పట్టణాలలోని శ్రామిక ప్రజలు వారిని అనుసరించారు దేశంలోని అన్ని సోవియట్లలోనూ బోల్షివిక్కులే నాయకత్వం వహించివుంటే శాంతియుత పద్ధతుల ద్వారా, అఖిల రష్యన్ ప్రభుత్వ సంఘాన్ని ఎన్నుకొనడంద్వారా సోషలిస్టు విప్లవాన్ని తీసుకురావడానికి అవకాశం వుండివుండేది అలా ఎన్నుకోబడిన ప్రభుత్వం పార్లమెంటు ద్వారా ప్రజల ముఖ్యకోరికలను నెరవేర్చగలిగి వుండేది

కాని, సహజంగానే బూర్జువావర్గానికి అధికారాన్ని వదులుకునే ఉద్దేశాలు చేవు గనుక, జూలైకి ముందే దేశంలోని అధికారమంతా సోవియట్లకే అప్పగించాలని పెట్రోగ్రాడ్‌లోకోరుకూ అప్పటికప్పుడు బయలుదేరినశాంతియుతప్రదర్శనను తాత్కాలికప్రభుత్వం క్రూరంగా అణచివేసింది జూలై సంఘటనలు చరమ దశను తెలియజేస్తాయి బూర్జువావర్గం అంతరరక్షణ వేసుకొన్న విప్లవ పదజాలపు ముసుగును తీసివేసింది ప్రజలు సాయుధ పోరాట పద్ధతిని అవలంబించేటట్లు అదే చేసింది.

అయినప్పటికీ కమ్యూనిస్టులు ఈ కవ్వింపులకు లోను కాలేదు రక్తాన్ని చిందించే అంతర్యుద్ధాన్ని తెచ్చి పెట్టకుండా సరియైన సమయం వచ్చినప్పుడు అధికారాన్ని చేపట్టడానికిగాను సోవియట్లలో వుండే శ్రామిక వర విప్లవశక్తులను నిర్మించడం చట్టసమ్మతమైన పద్ధతులను సమయోచితంగా కొనసాగించాడు 1917 అక్టోబరులో అటువంటి సమయం వచ్చింది. ఒక్క తుఱకి గడ్డు కూడా చేల్చకుండానే రెడ్‌గార్డులు రాజధాని నగరంలోని ప్రభుత్వ కార్యాలయాల సన్నిధిని ఆక్రమించుకున్నారు తాత్కాలిక ప్రభుత్వం దాగుకున్న పూర్వపు రాజభవనాన్ని మాత్రమే ముట్టడించి స్వాధీనం చేసుకోవలసి వచ్చింది అయినప్పటికీ కూడా చాలా కొద్దిమంది మాత్రమే రెడ్‌గార్డుల అగ్రహానికి గురయ్యారు ఇంతవరకు జరిగిన విప్లవాలన్నిటిలోను కనిన రక్తపాతం సంభవించిన విప్లవం అక్టోబరు రష్యన్ విప్లవమేనని భావించడం సరియైనదే

ఆ తరువాత మరో మూడు నాలుగుమాసాలలో రష్యా దేశమంతటా సోషలిస్టు విప్లవం విజయం పొందింది. ప్రజల కోరికలు ఇప్పుడు నెరవేర్చబడ్డాయి 1917 నవంబరు 8వ తేదీన జరిగిన సోవియట్ రెండవ మహాసభలో సోవియట్ ప్రభుత్వం ఆమోదించిన మొదటి తీర్మానం శాంతిని గురించి మానవజాతి సామ్రాజ్యవాద యుద్ధ బాధలనుండి ఎలాబైటపడాలో అది చూపింది రష్యా యుద్ధంనుండి బైటికి రావడమేగాక, యుద్ధంచేస్తున్న అన్ని దేశాలనూకూడ తన ఉదాహరణను అనుసరించవలసినదిగా కోరింది ఈ తీర్మానం యుద్ధానులేని ప్రపంచాన్ని సాధించే లక్ష్యంతో నున్న కమ్యూనిస్టుల సాధారణ విధానపు ప్రకటన, ఆ విధానమే తరువాత, శాంతియుత

(మిగతా 4 వ పేజీలో)

> 1917 అక్టోబరు విప్లవం జరిగినప్పటినుండీ సోవియట్ యూనియన్ సాధించిన అద్భుతమైన పురోగమనాన్ని మేము అనక్తితోను ఆశ్చర్యంతోను గమనించాం. క్రమబద్ధమైన సోషలిస్టు ప్లానింగ్‌ద్వారాను కార్యాచరణద్వారాను సోవియట్ యూనియన్ ప్రపంచంలోని ప్రధాన పారిశ్రామిక దేశాలలో ఒకటిగా తయారైంది విజ్ఞానశాస్త్ర సాంకేతిక రంగాలలో సోవియట్ ప్రజలు సాధించిన అభివృద్ధిని మేము అనక్తితో పరిశీలిస్తాము
>
> —ఘనా ప్రెసిడెంటు ఎన్ క్రుమా

భారత దేశానికి అభివాదాలు

భారతీయ మహాప్రజలకు మనః పూర్వకమైన అభివందనాలు భారత-సోవియట్ దేశాల ప్రజలమధ్య స్నేహసహకారాలు పెంపొంది మరింత బలపడుగాక!

(అక్టోబర్ విప్లవ దినోత్సవ సందర్భంలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ నినాదాలలో ఒకటి)

మానవుని మేలుకోసం సోవియట్ రష్యాకృషి

సోవియట్ యూనియన్‌లో పరిశ్రమలలోనూ వ్యవసాయంలోనూ కొత్తపాతశాలలు అస్పత్రులు నివాస గృహాల నిర్మాణంలో సాధ్యమైనా కోటానుకోట్ల రూబుల్సు ఖర్చు చేయబడుతున్నాయి ఏటా వాటిలో పనిచేసే వారి సంఖ్య పెరుగుతోంది

సోవియట్ ఆర్థికాభివృద్ధి యొక్క ఆశయాలేమిటో కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమంలో స్పష్టంగా నిర్ణయింపబడ్డాయి అన్నిటికంటె ఎక్కువగా, మానవుని సమస్త అభివృద్ధికి రోజు రోజుకీ ఎక్కువ అవుతున్న పాదార్థిక సాంస్కృతిక అవసరాలను తీర్చడానికి అవకాశం కలిగించే ఉత్తమ పరిస్థితులను సృష్టించడమే వాటి ఉద్దేశం 1961 లో జరిగిన 22 వ పార్టీ మహాసభ లౌకిక సంపద నభివృద్ధి చేయడానికి ఒక స్పష్టమైన కార్యక్రమాన్ని తయారుచేసింది ఇది కొత్త కర్తవ్యం ఏమీ కాదు అక్టోబరులో పెట్రోగ్రాడ్‌లో (ఇప్పటి లెనిన్‌గ్రాడ్) విప్లవ అరుణపతాకం ఎగురవేయబడినప్పటినుండీ 40 సంవత్సరాలకు పైగా సోవియట్ యూనియన్‌లో అందుకోసం కృషి కొనసాగించబడుతూనే వుంది

కొత్తగా ఏర్పడిన సోవియట్ రిపబ్లిక్‌లు అర్థికంగా వెనుకబడి వున్నాయి పూర్వపుజారు నుండి వాటికి స్థితి సంక్రమించింది దానికి రోదు స్థానిక విప్లవ ప్రతీమారకులు అండతో సామ్రాజ్యవాదులు సాయుధ దండయాత్ర సాగించారు, కాని మహోన్నత ఆశయాలచే ఉత్తేజితులై కమ్యూనిస్టు పార్టీచే నడుపబడిన ప్రజలు దురాక్రమణ దాడులను తరిమి వేశారు స్థానిక విప్లవ వ్యతిరేక శక్తులను అణచి వేశారు, ఒక బలమైన రాజ్యాన్ని నిర్మించారు, ఇప్పుడా రాజ్యం అర్థికాభివృద్ధి స్థాయిలో ప్రపంచంలో రెండవదిగా వుంది అర్థిక వ్యవస్థలోను సంస్కృతిలోను అనేక రంగాలలో ఇతర దేశాల కంటే ముందుండి కార్మికులు, రైతుల ఆదాయాలు బాగా పెరిగాయి ప్రజానీకపు జీవన ప్రమాణం పూర్తిగా మెరుగైంది

పచ్చే పది సంవత్సరాల్లో

ప్రజల జీవన ప్రమాణం ఇంకా ఇంకా పెరుగుతున్నది 1970 నాటికి ప్రజా క్షేమంగణనీయంగా అభివృద్ధి చెందుతుంది. తక్కువ వేతనాలు వచ్చేకార్మికులుగాని పరిమైన పనుపాయాలు లేనుండా తలదాచవడే బడుంబాలుగాని సంతృప్తికరమైన గృహ వసతిలేని కుటుంబాలుగాని వుండవు ప్రపంచంలోకల్లా తక్కువ పని గంటలు సోవియట్ యూనియన్‌లోనే వుంటాయి వచ్చే పది సంవత్సరాలలోను ప్రజలందరికీ జీవితావసర వస్తువులు సమృద్ధిగా లభిస్తాయి మానవుని నడిమెర సమస్త అభివృద్ధికి అవసరమైనంతవరకు న్యాయమైన ప్రాతిపదికపై వాడకం సరఫరా లభిస్తాయి

సోవియట్ యూనియన్‌లో గృహ నిర్మాణం పెద్ద ఎత్తున కొనసాగింపబడుతోంది గత కొంత సంవత్సరాలలోను అనేక గృహాలు నిర్మింపబడ్డాయి ఒక్క 1968 లోనే అయిదు నాలుగవ వంతు కొత్తగృహాలు 20 లక్షలు నిర్మింపబడ్డాయి ఇప్పటి పట్టణాలలోను పారిశ్రామిక కేంద్రాలలోను నిర్మింపబడ్డాయి 1964-1968 మధ్యకాలంలో 10-5 కోట్లకు మించిన కొత్త [illegible] అంటే సగటు ఒక్కటి ప్రతి జనాభాలో దాదాపు నగం మంది నూతన గృహాలలో ప్రవేశించబడంగాని, తమ పాతగృహాలలను మెరుగు చేసుకోవడంగాని జరిగింది గృహ నిర్మాణవేగంలో ప్రపంచంలోకెల్లా సోవియట్ యూనియన్‌దే అగ్రస్థానం భవిష్యత్తులోనూ సోవియట్ పౌరుల గృహ వసతులు మెరుగు అవుతూనే వుంటాయి ప్రస్తుతం అదాయంలో 4 శాతంగా వున్న ఇంటి అద్దె పూర్తిగా రద్దు చేయబడుతుంది నీరు, వంటకుసమాగించే గ్యాస్ విద్యుచ్ఛక్తి మొదలైన సౌ

డి. చెర్త్‌కోవ్

ర్యాలు బాగా ఉచితంగా చేయబడతాయి ప్రజల జీవన ప్రమాణాలను యెక్కువచేయడానికి వారిక శక్తిసామర్థ్యాలను సర్వతోముఖంగా అభివృద్ధిచేయడం ప్రాముఖ్యమైన విషయం.

సర్వతోముఖాభివృద్ధి

సోవియట్ యూనియన్‌లో బ్రహ్మాండమైన సాంస్కృతిక విప్లవం జరిగింది దీనికి స్పష్టమైన ఉదాహరణ నాకరీలలో వున్నారిలో దాదాపు నగంమంది పెకండరీ విద్యనుగాని ఉన్నత విద్యనుగాని పొందినవారే సోవియట్ యూనియన్‌లో ఏ ఇతర దేశంలోకంటె కూడా ఎక్కువ పుస్తకాలు ప్రచురింపబడతాయి సోవియట్ విజ్ఞాన శాస్త్రం రోదసికి బాటవేసింది.

సోవియట్ యూనియన్‌లో వైద్య సౌకర్యాలు ఉచితం. ఇప్పుడు ఏదేశంలోనూ లేనంతమంది డాక్టరు సోవియట్ యూనియనులో వున్నారు గామీణోరియంలలో వసతి ఉచితం అవుతుంది మందులు కూడా ఉచితంగానే ఇవ్వబడతాయి శరీర వ్యాయామం కోసం, క్రీడలకోసం ప్రభుత్వం ఇంకా ఎక్కువ నిధులను కేటాయింపుతోంది

ఈ ఉచిత సేవా సౌకర్యాలను ఎక్కువ చేయటంతోపాటు 1980 వరకూ వుండే మధ్య కాలంలో ప్రజల ఆదాయాలుకూడా పెరుగుతాయి ఎందుచేతనంటే, ఆదాయాలను నిర్ణయించడంలో మనిషి ఎంత పనిచేస్తాడు? ఎంత నైపుణ్యంతో చేస్తాడు అనేవి ప్రధానసూత్రాలు అవుతాయి

జీవిత పరిస్థితులను మెరుగుపరచడం, పనిచేయడానికి పాదార్థికమైన ప్రోత్సాహాన్నివ్వడం సోవియట్ ప్రజలను బూర్జువావంగా తయారుచేయడా అని కొందరు అడుగుతారు సోవియట్ యూనియన్‌లో సోషలిజాన్ని నిర్మించడంలో జరిగిన దాదాపు 50 సంవత్సరాల అనుభవమే దానికి దక్కాని సమాధానాన్ని చెబుతుంది మానవ సమాజం ఒక్క ఉత్సాహంతోనే గాక, అక్టోబరు విప్లవం నుండి ఉద్భవించిన వ్యక్తిగత అనక్తి జనాభాలోను కూడిన ఉత్సాహంతో కూడ నెలకొల్పబడాలి అని లెనిన్ మనకు ఉపదేశించాడు. ఈ ఆదేశాలు అనుగుణంగా ప్రజలకు తాము చేసే పనియొక్క పరిణామాలే అనక్తి కలుగజేసే ఒక విధానం అభివృద్ధి చేయబడింది ఈ విధానంలో నైతిక ప్రేరణలను బోనస్‌లను ఏ పనికి ఆ పనిచేసే వేతనాలు మొదలైన వివిధ పద్ధతులు అత

(మిగతా 4 వ పేజీలో)

> ప్రపంచ చరిత్రలో ఒక నూతన దశను ప్రవేశపెట్టిన, మరువ తగని 1917 వ సంవత్సరం నుండి మీ దేశం ఎల్లప్పుడూ నీరిక ప్రజ జ్ఞప్తిలోవుందని నేను మరోసారి నొక్కి చెప్పదల్చుకున్నాను ఉనికిలోకి వచ్చినప్పటి నుండీ ఇప్పటివరకూ మీ దేశం ప్రపంచంలోని ఇతర దేశాల ప్రజల సంక్షేమంపట్ల చూపెడుతున్న ఆదరణ బుజువు అవుతూనే వుంది.
>
> —గినీ ప్రెసిడెంటు సెకూతూరే

1980 కల్లా ఇండ్లఅద్దెలు రద్దు, సమిష్టి క్షేత్రాల్లో ఉచిత భోజనం

మహత్తర అక్టోబరు విప్లవానికి పూర్వమే 1912 లో లెనిన్ కార్మికులకు సామూహిక భీమా కార్యక్రమాన్ని తయారు చేశాడు మహత్తర అక్టోబరు సోషలిస్టు విప్లవం విజయవంతం అయినతరువాత ఆ లెనిన్నిష్ట కార్యక్రమం అమలు జరుపబడింది సోషలిస్టు నిర్మాణం సాధించిన విజయాల పరిణామంగా సోవియట్ యూనియన్‌లో సామూహిక భీమా, ఆ కార్యక్రమంలో వున్నదానికంటె ఎక్కువగానే అభివృద్ధి చేయబడింది

ఇప్పుడు సోవియట్ ప్రజలకు రెండురకాల ఆదాయాలు వస్తాయి [illegible] వచ్చే జీతం రెండవది ప్రజోపయోగపడుతుంది, ఈ ప్రజోపయోగ నిధులంటే ఏమిటి?

అవి, గృహ నిర్మాణం కోసం విద్యా వైద్య సౌకర్యాల కోసం సెలవులలో విశ్రాంతి తీసుకోడానికి నిర్మింపబడే విశ్రాంతి మందిరాలకు మామూలు కానిటోరియంలకు అత్యవసరపరిస్థితులలో నెలకొల్పే కానిటోరియంలకు ప్రత్యేక ఆహారాలకు ధరణాలకు ప్రత్యేక సౌకర్యాలకు పైబుయిపెందులకు శరీర వ్యాయామము క్రీడలు అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ బడ్జెటులో నుంచి కేటాయింపబడే జాతీయ ఆదాయంలో ఒక భాగం

వీటన్నిటిమీద ప్రభుత్వం పెద్ద మొత్తాలను ఖర్చు చేస్తుంది. ఉదాహరణకు యీ సంవత్సరము ప్రజోపయోగ నిధులు 8450 కోట్ల రూబుల్సు

సాంఘిక భీమా నిధి

సోవియట్ యూనియన్‌లో ప్రజోపయోగ నిధులలో గణనీయమైన భాగం, సాంఘిక భీమా నిధికి కేటాయింపబడుతుంది ఈ ధనం దేనికోసం ఖర్చు చేయబడుతుంది? దానికి స్పష్టమైన ఉదాహరణలు చూపడం మంచిది.

ఒక వ్యక్తికి జబ్బుచేస్తే దాన్ని నయం చేయగలడానికి అతడు తన స్వంతజబ్బు దమ్మిడీ కూడా ఖర్చు చేయనక్కర లేకపోగా అతడు జబ్బుగా వున్నన్ని రోజులూ జీతంలో 50 శాతంనుండి 100 శాతం వరకూ యివ్వబడుతుంది.

ఒకస్త్రీ ప్రసవించడానికి సెలవు తీసుకుంటే ఆమెకు రెండు నెలలు పూర్తిజీతం ఇవ్వబడుతుంది. ప్రసూతి వైద్యశాలలో ఆమెకయ్యే ఖర్చంతా ప్రభుత్వమే భరిస్తుంది. మాతా శిశు పోషణ సలహా కేంద్రాన్ని ఆమె ఉచితంగా ఉపయోగించుకోవచ్చు.

పెద్ద కుటుంబంగల తల్లులకు, కర్కసుకోర్చోయిన తల్లులకు గ్రాంటులు క్రింద ప్రభుత్వం పెద్ద మొత్తాలను ఖర్చు పెడుతుంది. 6కన్నను కన్న ప్రతి తల్లికి ప్రభుత్వం 20 రూబుల్సు ఇస్తుంది. నల్గవ శిశువును కన్న తల్లికి 65 రూబుల్సు ఇస్తారు అని గాక ప్రతినెలా కొంత ధన సహాయం కూడా చేయబడుతుంది పిల్లలు ఎక్కువమంది వున్న కొద్దీ ఈ ధన సహాయం కూడా ఎక్కువ అవుతూ వుంటుంది ఉదాహరణకు 10 వ శిశువునుగన్న తల్లికి 250 రూబుల్సు ఇవ్వడమేగాక ప్రతినెలా 15 రూబుల్సు సహాయం చేయబడుతుంది.

ఒక పరిశ్రమలోగాని ఆఫీసులోగాని పని చేసే అందరికీ కానిటోరియం చికిత్స అవసరం అయితే ఉచితంగానూ. అవసరం దానికయ్యే ఖర్చులో 50 శాతం ఖర్చులోగాని ఆ చికిత్స ఇవ్వబడుతుంది మిగతా 70 శాతం ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది

ఒక కార్మికుడు రిటైర్ అయితే ప్రభుత్వం అతనిసంపాదనలో 50 శాతం నుండి 100 శాతం వరకూ చెల్లిస్తుంది (ఇది అతడు చేసే పనిని బట్టి పని చేసిన కాలాన్నిబట్టి నిర్ణయింపబడుతుంది) భరణంకోసం ప్రభుత్వ ఎడ్జెటులో శేషాంశాలే మొత్తాలు రాలా పెద్దవి 1964 లో ఆ మొత్తాలు 700 కోట్ల రూబుల్సు అయినాయి అంటేగాను సబ్బుమదేశాలలో సాంఘిక భీమాలో నిరుద్యోగ సహాయం వుంటుంది సోవియటు యూనియన్‌లో అలా లేదు ఏమీ లేదు ఎందుచేతనంటే సోవియట్ ఆర్థిక వ్యవస్థ ప్రజలందరికీ పూర్తి పని కల్పిస్తుంది. అక్కడ నిరుద్యోగమనేదిలేదు.

సోవియట్ యూనియన్‌లో గృహనిర్మాణానికి చాలా ధనం హెచ్చింపబడుతోంది. అద్దెలు సామాన్యంగా. అందులో నివసించే వారి ఆదాయంలో 4 లేక 5 శాతం మాత్రమే

ఈ సంవత్సరం విద్య నభ్యసిస్తున్నవారు 42 కోట్లమంది. 1965 లో వారిసంఖ్య 44 కోట్లు [illegible] సోవియట్ యూనియన్‌లో విద్యాబోధన ఉచితం. అంతేగాక, ప్రత్యేక పెకండరీ విద్యాసంస్థలలోను, ఉన్నత విద్యా సంస్థలలోను చదివే విద్యార్థులకు స్టైపెండులు దులు ఇవ్వబడతాయి హాస్టల్సులో వుండడానికి భోజనానికి, అమ్మే ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుంది

పరిశ్రమలలోను, ఆఫీసులలోను పనిచేసే వారి ఆదాయాలు ఎక్కువ చేయడానికి సోవి

> సోవియట్ విప్లవం మానవ సమాజాన్ని ఒక పెద్ద గంపలో ముందుకు తీసుకుపోయింది. మానవ పెట్టుబడుల సంతతి శేషోపంతమైన జ్ఞానాలను వెలిగించింది మానవ నాగరికతకు పునాదులు వేసింది, ప్రపంచం దానివైపుకు పురోగమిస్తూంది, సోవియట్ యూనియన్‌తో స్నేహము సహకారము మన కెంతగానో సహాయ పడ్డాయనడంలో సందేహంలేదు అది ఒక ఆర్థిక సాంస్కృతిక అభివృద్ధి రంగంలోనే కాదు ఈ స్నేహ సహకారాలు మన దిఙ్మండలాలను విస్తృత మొనర్చాయి
>
> —జవాహర్ లాల్ నెహ్రూ

యట్ యూనియన్‌లో ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వబడుతుంది ఈ సంవత్సరం సోవియట్ యూనియన్‌లో నున్న మొత్తం ఉద్యోగులలో పాతిక భాగం (ఉపాధ్యాయులు, డాక్టర్లు, ప్రజా భోజనశాలల్లోను, మున్సిపల్ సర్వీసులలోను పని చేసేవారు) జీతాలలో కొత్త గ్రేడులలో చేర్చబడ్డారు వారి ఆదాయాలు సగటునకన్న 21 శాతం పెరిగాయి

ఆదాయాలలో వచ్చే ఈ పెరుగుదలతో పాటు ప్రజోపయోగ నిధులనుంచి కూడా వారి ఆదాయాలు పెరుగుతున్నాయి.

వచ్చే సంవత్సరం యీ ప్రజోపయోగ నిధులు 4000 కోట్ల రూబుల్సు వుంటాయి అనగా జనాభాలో (సగిద్ద మొదలు వృద్ధుల వరకూ) తలఒక్కంటికిసాలికి 170 రూబుల్సు అవుతుంది మరో 15 సంవత్సరాలలో ఈ ప్రజోపయోగ నిధులు 25000 - 26500 కోట్ల రూబుల్సు అవుతాయి

1980లో యీ ప్రజోపయోగ నిధులనుంచి ప్రజలకు చెల్లించే మొత్తం జనాభా యావత్తుకూ వచ్చే ఆదాయంలో సగం వుంటుంది అన్నదు ఇండ్ల అద్దెలుండవు సంస్థలలోను కంపెనీలలోను సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలోను, భోజనాలు, ప్రయాణ ఖర్చులు, మరికొన్ని ఖర్చులు ఉచితం అవుతాయి.

మనం కమ్యూనిజానికి దగరకు వస్తున్నకొలదీ జనరాశి ప్రభుత్వంమంచి వచ్చే సహాయాలు ఎక్కువ అవుతూ వుంటాయి

— (సోవోస్త్రీ వార్తా సంస్థ)

తూర్పుగోదావరిజిల్లా సామర్లకోట విజ్ఞాన మందిరి అధ్వర్యాన ప్రతి ఆదివారం జరుగుచున్న సాహిత్యసభలో 5 వ కార్యక్రమంగా 1 వ తేదీన శ్రీ అవంత్స సోమసుందర్ అధ్యక్షతను జరిగింది శ్రీ దర్భా రాంషా 'సాహిత్య పరమార్థము' అను విషయముపై ప్రసంగించు సాహిత్యవిమర్శకులు నణవుడు ఆసక్తకు హాజరయ్యారు.

సోవియట్‌లో ఉన్నత విద్య

సోవియట్ యూనియన్ నేడు పారిశ్రామిక వ్యవసాయ రవాణా భవననిర్మాణం, విద్య వైద్య సాహిత్య కళారంగాలలోను జయవృద్ధి, జగోళ, తదితర శాస్త్రీయ, సాంకేతిక రంగాలలోను అత్యున్నత స్థానంలో ఉండడానికి కారణం. ఆ దేశంలో ఉన్నత విద్య సర్వతోముఖంగా అభివృద్ధి చెందడం

శ్రీ జాన్న వీరిసరేంద్రదేవ్

వల్లనే, నేడు సోవియట్ దేశంలో 738 ఉన్నత విద్యాసంస్థలు కలవు వాటిలోని విద్యార్థులు సంఖ్య 29 45 000 ఇంతమంది ఉన్నత విద్యార్థులు ప్రపంచంలో మరి ఏ ఒక్కదేశంలోనూ లేదు

విప్లవానికి పూర్వం రష్యా దేశంలో ప్రతి నలుగురిలోనూ, ముగ్గురు అవిద్యావంతులే విప్లవానంతరం సోవియట్ ప్రభుత్వం 1919 దేశంలో 28 వ దేశంలో నిరక్షరాస్యతను నిర్మూలించే నిమిత్తం ఒక డిక్రీని పాస్ చేయడం జరిగింది. తరువాత సోవియట్ రష్యాలో అనతి కాలంలోనే నిరక్షరాస్యత నిర్మూలింపబడింది. నేడు దేశంలో 8 40,00 000. ఏదో ఒక పాఠశాలలో విద్య నభ్యసించుకున్నారు

విప్లవానికి పూర్వం రష్యా దేశం ఉన్నత విద్యలో చాలా వెనుకబడి యుండెడిది 1913 లో రష్యాలోని ఉన్నత విద్యాలయాలసంఖ్య 105 మాత్రమే వీనిలోని విద్యార్థులసంఖ్య 123 000లకు మించిలేదు అనాడు శ్రామికవర్గ ఎల్లలకు ఉన్నత విద్య, బుద్ధిపూర్వకంగానే నిరాకరించడం జరిగింది 1887 లో అనాటి విద్యాసంత్రి డెల్వాసోవ్ బహిరంగపరచిన, చెప్పుల కుట్టువాని వంటచేయువాని, గుడ్డలు ఉతుకువాని ప

రేడియో

ఆదివారం, నవంబరు 8
శక 1886 ★ కార్తీక 17

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం, వ్యవసాయ విశేషాలు; 6-40 అం. వా: 6-45 భక్తిరంజని - ప్రార్థన గీతాలు; 6-55 సూక్తి ముక్తావళి 7-00 తె వా; 7-15 సంగీత శకలం 7-30 అమరవాణి; 7-45 సుబ్బలక్ష్మి సంగీత్; 8-00 అం వా; 8-15 ప్రాంతీయ 8-30 పాలపిల్లి 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 న్యూస్ మరియు పాపులర్; 1-00 హైదరాబాద్ వార్తలు; 1-40 హిందీ వా 1-50 తె వా; 2-00 సమాప్తి

3 00 నాటిక (హైదరాబాద్) 4-00 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా; 6-15 వస్తుతాంశం; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా 7-15 గ్రామస్థులకు 7-30 ఫిల్మ్ సంగీతం, 7-45 జాస్తి నారాయణరావు - ప్రవచనం 7-55 క్లారినెట్ 8-55 వస్తుతాంశం; 9-00 అం వా; 9-15 ఆంగ్లమునకు; 9-25 విరామసంగీతం; 9-30 రాగరసం; 9-45 లలిత సంగీతం 10 00 షేక్ మదీనా పాషాబ్; 10-30 అం. వా. 10-35 సమాప్తి - జన గణ మన

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ; 6-40 అం. వా: 6-45 వి. రిలే; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె వా 7-15 సంగీతరసం; 7-30 అమరవాణి 7-45 నరోడ్; 8-00 అం. వా; 8-15 లలిత సంగీతం; 8-30 మరాటి శ్రోతలకు; 9-00 బచ్చోంకేలియే; 9-30 కన్నడ శ్రోతలకు; 10-00 సర్గం; 11-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 చిత్రజగత్; 1-00 రంగవల్లి 1-40 హిందీ వా; 1-50 తె వా; 2-00 వాతావరణ సూచన. ప్రాదేశిక సుగమ సంగీత్ 2-10 అ వా; 2-20 బాలచిత్రోదయం; 3-00 పరిజ్ఞానం - నాటిక 4-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 వస్తుతాంశం; 6-20 హైదరాబాద్ వి. రిలే; 7-00 తె వా; 7-15 హైదరాబాద్ 7.30 నగరవాణి; 7-45 హైదరాబాద్ 8-00 ఆంగ్లమునకు; 8-15 చిత్రసీమ; 8-45 ప్రసంగం(ఉర్దూ); 8-55 వస్తుతాంశం 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 సుబ్బలక్ష్మి సంగీత్; 9-45 నవరస; 10-30 అం. వా 10-35 సమాప్తి - జన గణ మన.

హైదరాబాద్ - బి

కడప

265.1 మీ (1130 కిలోహెర్జ్)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్జ్)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (8355 కిలోహెర్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హైదరాబాద్ వి. రిలే; 7-45 సమాప్తి

49.02 మీ (6120 కిలోహెర్జ్)

8-00 హైదరాబాద్ ఎ. వి. రిలే; 8-30 వయొలిన్ 9-30 సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్)

మధ్యాహ్నం: 12-30 హైదరాబాద్ ఎ. వి. రిలే; 2.10 కదంబం; 2-20 హైదరాబాద్ ఎ. వి. రిలే; 4-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 హైదరాబాద్ ఎ. వి. రిలే; 6-20 గ్రామస్థులకు 7-00 తె వా; 7-15 గ్రామస్థులకు; 7-30 వాద్యగోష్ఠి - నిలయ విద్యాంసులు; 8-00 హైదరాబాద్ ఎ. వి. రిలే; 8-45 మధురమణి అయ్యర్; 8-55 హైదరాబాద్ ఎ. వి. రిలే; 9 15 వి. రిలే 9-30 సంగీతామృతం; 10-30 హైదరాబాద్ ఎ. వి. రిలే; 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోహెర్జ్)
30.93 మీ (9720 కిలోహెర్జ్)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం; 7-00 తె వా; 7-15 సంగీతమంజరి; 7-30 వయొలిన్; నిలయ విద్వాంసులు; 8-00 అం. వా; 8-15 మ. ఏ. రిలే; 9-15 సమాప్తి

మధ్యాహ్నం: 10-45 ఆటవిడుపు; 11-30 కళారంగం; 12-00 హుమాయి; 12 30 సూర్య కాంతి; 1-00 వాద్యగోష్ఠి; 1-30 అం. వా; 1-40 గీతమంజరి; 1-50 తె. వా; 2-00 సుందరగీతం; 2-10 పాపామలర్; 3-00 గోటువాద్యం 4-00 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా; 6-05 మ. ఏ రిలే; 6-20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ - తమిళం; 6-35 చిదంబరం ఎస్ రాజారామన్; 7-00 తె. వా; 7-15 క్లారినెట్; 7-30 ప్రసంగం (తమిళం) 7-45 మ. ఏ. రిలే; 8-30 వీణ; 8-55 వస్తుతాంశం; 9-00 అం వా; 9-15 ఆంగ్లమునకు; 9-30 పాశ్చాత్య సంగీతం; 10-35 సమాప్తి - జన గణ మన

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా గంపలగూడెం గ్రామ పైలట్సు అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం నవంబరు 1 న జరిగింది. నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ గూడూరు శ్రీమన్నారాయణ, కార్యదర్శిగా శ్రీ ముప్పాళ్ల రాధాకృష్ణమూర్తి, కోశాధికారిగా శ్రీ రామిశెట్టి వెంకట నరసయ్యగార్లు ఎన్నికైనారు.

* * *

దీపావళి పండగనాటి ప్రమాదాల్లో కలకత్తాలోనూ పరిసర ప్రాంతాల్లోనూ యాభై మందికి పైగా కాలిండి.

కొల్లేటిబంజరుపట్టాభూములు పర్మనెంట్ జోన్‌లో చేర్చాలి

ఏలూరుతాలూకా కమ్యూనిస్టుపార్టీ సప్తమ మహాసభ తీర్మానం

ఏలూరు నవంబరు 5

కొల్లేటి బంజరు పట్టాభూమిని పర్మనెంటు జోనులోచేర్చి రెండవ పంట సాగుకు నీరు సప్లయి చేయాలనీ వరదకు గురికాబడిన పట్టాభూములకు, రెండవపంట సాగుకు పర్మిషన్ యిస్తూ నీరు సప్లయి చేయాలనీ వరదకు గురికాబడిన పట్టాభూములకు పూర్తి రెమిషన్ యిస్తూ నీరు సప్లయి చేయాలనీ బంజరు భూములకుపట్టా లివ్వాలనీ కొల్లేటి వరద నివారణ స్కీమును వెంటనే అమలుజరపాలనీ ఏలూరు తాలూకా కమ్యూనిస్టు పార్టీ 7 వ మహాసభ తీర్మానించింది

ఈమహాసభ నవంబరు, 1 2 తేదీలలో పెదపాడు గ్రామంలో జరిగింది

మహాసభకు అధ్యక్షవర్గంగా శ్రీయుతులు పులవర్తి విజయసారథి అడ్డగర్ల రామయ్య ఆరవల్లి సూర్యనారాయణగార్లను ఎన్నుకున్నారు పార్టీ అధీనపత్రి శ్రీమతి వి. విమలాదేవి(ఎం ఏ గారు జండాప్రతిష్ఠాపన జరిపారు.

మహాసభకు 25 గ్రామాలనుండి 60 మంది ప్రతినిధులు 10 మంది పౌరాణిక ప్రతినిధులు హాజరైనారు రాజకీయ నివేదికను శ్రీ కవుబూరి వెంకటేశ్వరరావు శ్రీ ఇందుకూరి సుబ్బరాజు శ్రీ సంకు అప్పారావుగార్లు సమర్పించారు అ తరువాత ముసాయిదా సభ ఆమోదించింది. తదనంతరం తాలూకా కమ్యూనిస్టుపార్టీ నిర్మాణం గూర్చి కార్యదర్శి శ్రీ నేతల పోతరాజులనివేదికనిచ్చారు.

కామ్రేడ్స్ టోగ్లియాటి మారిన్ థోరే, బెంజిమిన్ గ్రూట్వాల్ మీకిన సత్యగ్రహంలో మరణించిన కామ్రేడ్స్‌కు కామ్రేడ్స్ కాలి సుబ్బారావు కొడుదుల మహాలక్ష్మయ్య వ్రథాని నెహ్రూ మరణాలకు తమ సంతాపాన్ని వెలిబుచ్చుతూ తొలుత తీర్మానించారు.

తర్వాత 35 మంది సభ్యులతో కూడిన నూతన సమితికి 11 మందితో కూడిన కార్యవర్గం 5 మందితో కూడిన కార్యదర్శి వర్గం ఎన్నుకోబడినవి. జిల్లా పార్టీ మహాసభకు 28 మంది ప్రతినిధులను ఎన్నుకొన్నారు.

తనందర్భంగా 2వ తేదీ రాత్రి పెద్ద బహిరంగసభ జరిగింది. 2500 మంది హాజరైనారు. శ్రీ కోండ్రు సుబ్బారావు అధ్యక్షత వహించారు.

శ్రీమతి విమలాదేవిగారు కాంగ్రెస్‌పట్ల కమ్యూనిస్టుపార్టీ వైఖరిని సుదీర్ఘంగా వివరించారు పోటీపార్టీవారు కమ్యూనిస్టు పార్టీనుండి చీలిపోయిన సిద్ధాంతః రాజకీయ కారణాలను శ్రీ సర్వేశ్వరరావుగారు వివరించారు. శ్రీ సంకు అప్పారావుగారు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ చిలికలు మనదేశ రక్షణ. కాశ్మీరు సమస్యలను వివరించారు

సభానంతరం శ్రీ మాజీ క్యాలరావు (ఏలూరు) దళం వారిచే అల్లూరి సీతారామరాజు బుర్రకథ చెప్పబడింది.

బ్యాంకులను జాతీయం చేయాలనీ ధాన్యం లోకు వ్యాపారం, ప్రభుత్వమే నిర్వహించాలనీ గుండేరు, తమ్మిలేరు ప్రాజెక్టు నిర్మాణం వెంటనే ప్రారంభించాలనీ సక్రమమైన భూసంస్కరణలను వెంటనే అమలుజరపాలని కూడా సభవారు తీర్మానించారు.

కొవ్వూరు తాలూకా కమ్యూనిస్టు మహాసభ

కొవ్వూరు, నవంబరు 5

పశ్చిమ గోదావరిజిల్లాలోని కొవ్వూరు కాదేవల్లిగూడెం, తణుకు భీమవరం తాలూకాల్లో వరదలవల్ల పంటలను పాడు చేస్తున్న యూరకాల్వకుని కొవ్వాడ కాల్వలకు ముంపు నివారణ పథకాలను వెంటనే అమలు చేసి ముంపునివారణకూ మరికొంతభూమి సాగుకూ కొకర్యం కలుగజేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ కొవ్వూరు తాలూకా కమ్యూనిస్టు మహాసభ తీర్మానించింది.

ఈ మహాసభ యర్నగూడెంలో నవంబరు 1, 2 తేదీల్లో జరిగింది

మహాసభకు శ్రీయుతులు మద్దుకూరి సత్యనారాయణ, చేకూరి భద్రరాజుగార్లు అధ్యక్షవరంగా ఎన్నుకోబడ్డారు.

పొగాకోటలు, చెరకు, వరితోటల వంటి పనులున్నా తాలూకాలోని వివిధ కాలనుండి 80 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

జిల్లా సమితి కార్యదర్శి శ్రీ యం వి. యన్ కనకర్ పార్టీ ముసాయిదా కార్యక్రమం, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో సిద్ధాంత విభేదాలపై నివేదించారు చర్చల అనంతరం ఇూ రెండింటిని యేకగ్రీవంగా ఆమోదించారు

జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ మారెళ్ళ నరసింహారావు పార్టీ నిర్మాణంపై వివేచిస్తూ, పార్టీలో చీలికవచ్చి, పోటీ పార్టీ నిర్మాణానికి ముందు తాలూకాలో 223 మంది సభ్యులుంటే పోటీ పార్టీలో చేరిన వారు 50 మంది మాత్రమేనని కొద్దిమంది తటస్థులుగా వున్నారనీ మిగిలినవారు తమ పార్టీ సభ్యత్వాన్ని వునరుద్ధరించు కొన్నారనీ చెప్పారు ఇంకా అనేక మంది పార్టీతోవుంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్న కార్యకర్తలు పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించి పార్టీని ముందుకు తీసుకు వెళ్లటకు యే విధంగా ఉత్సాహం చూపుచున్నదీ తెలియజేశారు

శ్రీ భద్రరాజుగారు కార్యకలాపాలపై నివేదికనిస్తూ అధికవస్త్రుల వ్యతిరేక ఉద్యమం ఆహారధరల పెరుగుదల వ్యతిరేక ఉద్యమం, ఇతరకార్యక్రమాలపై సాగిన కార్యక్రమాన్ని వివరించి వీటిలో పోటీ పార్టీవారు అవలంబించిన దిగజారుడు దర్యలను వివరించారు

సభాప్రారంభంలో కామ్రేడ్స్ థోరే టోగ్లియాటీ బెంజమిన్ డేవిడ్ అబో గ్రోడ్వాల్ మిస్‌దత్తు అజయమోహన్, పండిత నెహ్రూ జయసూర్య అచ్చమాంబ రాజారావుగార్ల మరణానికి, తాలూకాలో యామధ్య దనిపోయిన సబూరి నారాయణరాజు పైడి గంగయ్య జిల్లా నాయకులు నోరి నారాయణమూర్తిగార్ల మృతికి సంతాపాన్ని వెలిబుచ్చారు

లోతు నూతులపై ఆధారపడి అనేక వ్యయప్రయాసలకోర్చి అక్షయ ఎత్తైనజూయ్యాటీ యీ తాలూకాలో చెల్లిస్తున్న యీ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తిని విస్తరించేసి, రైతాంగానికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని కోరుతూనూ, అవసరమైతే తన జనరల్ నిధులనుండి ప్రభుత్వానికి అప్పు యిచ్చుటద్వారా యీ పథకాలు అమలులోనికి వచ్చుటకు తోడ్పడవలసిందిగా పశ్చిమగోదావరిజిల్లా పరిషద్‌వారికి విజ్ఞప్తిని చేస్తూనూ మహాసభ తీర్మానించింది.

మరో తీర్మానంలో ఈ పంటల తరుణంలో ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించి గ్రామగ్రామాన చౌకడిపోలద్వారా కిలో 46 పైసలకు పేద ప్రజానీకానికి అందజేయాలని కోరారు.

గోదావరి అనకట్ట పూర్తిగా శిథిలం కాకముందే రెగ్యులేటర్ రోడ్డువిడ్డిని నిర్మించాలనికూడా కోరారు.

అనంతరం శ్రీ యు ఉలు మద్దుకూరి సత్యనారాయణ (కార్యదర్శి) చేకూరి భద్రరాజు (సహాయ కార్యదర్శి) తొలుపాక సుబ్బారావు, టి వి రత్నం, దుగ్గిరాల గోపాలకృష్ణగార్లు కార్యదర్శి వర్గంగాను మరో పదిమంది కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకోబడ్డారు. జిల్లా మహాసభకు 14 మంది ప్రతినిధులను ప్రేక్షకులను ఎన్నుకొన్నారు

ఈ మహాసభను జరుగకుండా చేయాలని పోటీపార్టీ కార్యదర్శి గ్రామగ్రామాన విఫల ప్రయత్నం చేశారు

తణుకు తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ

తణుకు నవంబరు 5

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా కమ్యూనిస్టుపార్టీ 7 వ మహాసభ అత్తిలి "వెంకట అంజమాంబా భవన్ లో జరిగింది మహాసభకు అత్తిలి కార్యకర్తలు తక్కువ సైములో సమర్థవంతముగా ఏర్పాట్లు చేయగలిగారు అత్తిలి వర్తక సంఘంవారు వస్తు రూపేణా ఆర్థికంగాను తోడ్పడ్డారు. ప్రతినిధుల కందరకు సమావేశము, భోజనములు, పడకలు ఒకే చోట ఉండేటట్లు చేయగలిగారు

1950 లో ప్రభుత్వపోలీసు తుపాకిగుండ్లకు ప్రాణాలర్పించిన కామ్రేడ్స్ కలిదిండి సూర్యనారాయణరాజు, గంధే టి నరసింహారావు పేర్లతో ద్వారాలను నిర్మించారు

తణుకు తాలూకా పార్టీ నిర్మాతలలో ఒకరైన శ్రీ కోటిపల్లి అప్పన్నగారు జెండా ప్రతిష్ఠావన జేశారు ఆ సందర్భంలో మాట్లాడుతూ పోటీపార్టీ ఏర్పడి పార్టీ విచ్ఛిన్నానికి పూనుకున్న ఈ పరిస్థితులలో పార్టీ జెండాయొక్క గౌరవాన్ని కాపాడవలసిన అవసరాన్ని కామ్రేడ్సు గ్రహించాలని ఆయన కోరారు.

సభకు అధ్యక్షవర్గముగా శ్రీయుతులు కలిదిండి భీమరాజుగారు, కప్పల దైవసాయం కొమ్మన సత్యంగారలను ఎన్నుకొన్నారు

తొలుత కామ్రేడ్స్ టోగ్లియాటీ మారిన్ థోరే, బెనిమిన్, బెంజిమిన్ డేవిన్ అజయ్ ఘోషులకు తణుకు కమ్యూనిస్టుపార్టీ ఉద్యమంలో కృషిచేసి అకాల మరణము నొందిన కామ్రేడ్ సుల్లంపల్లి సోమేశ్వరరావు, దేవళ్ళ సత్యం, రుద్రరాజు సూరవరాజు, గంధము వెంకన్నగారలకు సభ శ్రద్ధాంజలి సర్పించింది

ప్రదాని నెహ్రూ, జయసూర్య, చెరుకువాడ నరసింహంపంతులు రైతునాయకులు భూపతిరాజు సుబ్బతాతరాజుగార్ల మృతికి కూడ మహాసభ తన విచారాన్ని తెలియ జేసింది.

విశాలాంధ్ర సంపాదకులు శ్రీ పీటుకూరి బలరామమూర్తిగారు పార్టీ ముసాయిదా తీర్మానాన్ని వివరించారు

తరువాత తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యకలాపాల రిపోర్టును శ్రీ టి సూర్యారావు శ్రీ భూపతిరాజు సుబ్బరాజుగారలు ప్రవేశపెట్టారు ఎక్కువ మంది కార్యకర్తలు తాలూకా కార్యకలాప నివేదికపై మాట్లాడారు.

ఈ మహాసభకు 54 గ్రామాలనుండి 203 మంది ప్రతినిధులు హాజరయ్యారు పార్టీ నిర్మాతలు నల్లపరాజు, భాస్కరరాజు, కోటిపల్లి అప్పన్న మొదలగువారు ఈ ప్రతినిధులలో ఉన్నారు గతంలో నిస్తబ్దతగా ఉండి పోటీపార్టీ ఏర్పడిన ప్రస్తుత పరిస్థితులలో తిరిగి పార్టీని సమర్థవంతముగా ప్రజలలోకి తీసుకొని వెళ్ళవలసిన అవసరమును గుర్తించి కతారి సుబ్బరాజు (పాలూరు) గొట్టుముక్కల అప్పలరాజుగారు (నెలమూరు) వంటివారు తిరిగి పార్టీలో గట్టిగా పనిచేస్తామని ఈ మహాసభకు హామీఇచ్చారు.

ఈ మహాసభలో 31 మందితో కూడిన తాలూకా కమ్యూనిస్టు సమితి ఎన్నుకొన్నారు

తాలూకాసమితి (శ్రీయుతులు భూపతిరాజు సుబ్బరాజు (కార్యదర్శి) తిరుమలశెట్టి సూర్యారావు కలిదిండి భీమరాజు కోటిపల్లి అప్పన్న మద్దాల వెంకటస్వామి సత్తి కృష్ణారెడ్డి కొమ్మన సత్యంగారలను కార్యదర్శి వర్గముగాను 21 మందిని కార్యవర్గంగాను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నది

పోటీపార్టీవారి అఖిలభారత మహాసభ కలకత్తాలో జరుగుచున్న సందర్భములో కొంత మంది బెంగాల్ నాయకులనుఅరెస్టుచేసినందుకు ఖండిస్తూ మహాసభ తీర్మానించింది.

ఆహార సమస్య పరిష్కారములో ప్రభుత్వ భూస్వామ్య అనుకూల దర్యలను విరసిస్తూ గోదావరి నదిపై అనకట్ట కట్టవలసిందిగానూ యీళ్ళ స్థలములు, బంజరు భూములను పేదలకు పట్టాలు యివ్వవలసిందిగాను ఎర్రకాలవ ముంపుకు గురైన బాధితులకు సహాయం చేయవలసిందిగాను తీర్మానించారు

ఆ రాత్రి శ్రీ కోటిపల్లి అప్పన్నగారి అధ్యక్షతన పెద్ద బహిరంగసభ జరిగింది. శ్రీ వంక సత్యనారాయణ గారు మాట్లాడారు

సభానంతరం ఆసోర దళంవారు అల్లూరి సీతారామరాజు బుర్రకథ చెప్పారు.

ఘనపురం, వరదన్నపేట, హనుమంతర్తి బ్లాక్ కమ్యూనిస్టుపార్టీల మహాసభ

వరంగల్, అక్టోబరు 31

వరంగల్ తాలూకాలోని ఘనపురం, వర్ధన్నపేట, హనుమంతర్తి బ్లాకుల కమ్యూనిస్టు పార్టీ సంయుక్త మహాసభ చెన్నూరుగ్రామంలో జరిగింది, వివిధ బ్లాకులనుండి వచ్చిన 150 మంది హాజరయినారు.

శ్రీయుతులు అబ్రహీం బండెలి గాండ్ల మల్లయ్య అధ్యక్షవర్గంగా వ్యవహరించారు

ఘనపురం బ్లాక్‌వారు ధర్మసాగరంనుండి 90 మంది బస్సెక్కి ఎర్ర జెండాలతో అలంకరించుకొని పదహారువరకు చేరుకొన్నారు.

ప్రారంభములో అమరవీరులు భారతకమ్యూనిస్టుపార్టీ నిర్మాత అజయ్ టోగ్లియాటీ థోరే డేవిన్ నెహ్రూ జయసూర్య అచ్చమాంబ మొదలగు వారికి వర్ధంతులనాయకులు వ్రజాళరెడ్డి ఈ ప్రాంతీయ అమరవీరులు గింజల నరసింహారెడ్డి, మేకల కొమరయ్య మొదలగువారి సంతాప తీర్మానాలు చేశారు

శ్రీ కొండవలి గోపాలరావు సిద్ధాంత విభేదాలపై జాతీయసమితి ముసాయిదాపై నివేదికను, కార్యక్రమం ముసాయిదాపైన నివేదిక విచ్చారు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు

జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ తీగల సత్యనారాయణరావు మాట్లాడారు.

తర్వాత మూసుబట్టాపలు: మనపురం-వర్ధన్నపేట-హనస్ పర్తి బ్లాకులు వేరు వేరుగా సమావేశమై బ్లాకు కార్యదర్శుల - కార్యదర్శివర్గ సభ్యుల కమిటీల నెన్నుకొన్నారు.

మనపురంబ్లాకు కార్యదర్శిగా శ్రీ అబ్రహాం కార్యదర్శి సభ్యులుగా చిర్రా వెంకటరెడ్డి పెండ్యాల రాఘవరావు, సందనారాయణ, తోకల రాజిరెడ్డి యం సంజీవరెడ్డి వి. రామచంద్రారెడ్డి, వీరమల్లయ్య వి భద్రయ్యలు ఎన్నిక అయ్యారు. మొత్తం 31 మందితో కమిటీఎన్నిక అయినది

వర్ధన్నపేట బ్లాకులో కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిగా శ్రీ ఇస్మాయిల్, సహాయ కార్యదర్శిగా శ్రీ బూక్యా ఎన్నిక అయ్యారు. మరో ఐదు ఎనుకార్యదర్శివర్గసభ్యులు బూక్య (తన్నూరు) గాండ్ల మల్లయ్య కొమ్మినేని నర్సయ్య రాజబల్లు, మహబూబుఅలీగార్లు ఎన్నికయ్యారు మొత్తం 31మందితో కమిటీ ఎన్నిక అయినది

హనస్ పర్తిబ్లాకు కమ్యూనిస్టుపార్టీ అర్గనైజింగ్‌కమిటీ కన్వీనరుగా శ్రీ తోకల రాజారెడ్డితో సహా ముగ్గురితో కమిటీ జిల్లా కమ్యూనిస్టు సమితిచే ఏర్పాటు చేయబడింది.

విజయనగరం నవంబరు 4

విజయనగరం టౌన్ దుకాణదారుల సంఘ కార్యవర్గం సమావేశమై రైలింగ్సులో వుండు వంతదార కాస్తులులేని టౌన్ దుకాణదారులకు కాస్తులు యివ్వాలనీ కాస్తులున్న ప్రతివారికి కొత్త కాస్తులు యివ్వాలని తీర్మానాలుచేశారు.



రేపల్లెతాలూకా కమ్యూనిస్టుపార్టీ 7 వ మహాసభ అక్టోబరు 30 31 వ తేదీలలో బట్టిప్రోలులో జరిగింది ఆ సందర్భంగా జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తున్న ప్రతిపక్షనాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు

రైళ్ళలో చేపల ఎగుమతి నిల్చివేత

కాంగ్రెస్ నేతలకు 'సూసెన్స్'గా వుంటుందట!

భీమవరం నవంబరు 5

ఈనెల 1 తేదీ భీమవరంనుండి చేపలునుండి లివర్సు మద్రాసు వైపుకూడా హైదరాబాద్ వైపుకూడా విజయవాడకుగాని 10 వ తేదీ వరకు బుక్‌చేసుకోవద్దని రైల్వే అధికారులు ఒక నిర్ణయం చేశారు కాంగ్రెస్ మహాసభ గుంటూరులో జరుగుచున్న కారణంగా మంత్రులకు పై అధికారులకు సూసెన్సు'గా యుంటుందని ఈ సదిరోజులకు రైల్వే బుకింగ్‌లు ఆపివేయమని ఉత్తర్వులు వచ్చినాయట! ఈ దర్య చాలామంది మత్స్యపారిశ్రామికులకు కష్టంగా కనిపించింది (వి వి)

విశాల విశ్వంపై....

(శీ వ పేజీ తరువాయి)

సహజీవన విధానంగా పేరుగాంచింది.

సోషలిస్టు సమాజ నిర్మాణం

అక్టోబరు విప్లవం పెట్టుబడిదారులనుంచి, భూస్వాముల నుంచి అధికారాన్ని కైవశం చేసుకుంది మిల్లులను, ఫ్యాక్టరీలను రైల్వేలను బ్యాంకులను జాతీయం చేసింది అది రైతులకు భూమి నిచ్చింది రష్యాలో వలస ప్రజలకు స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టింది తమ భవిష్యత్తులను తామే రూపొందించుకోగలేటట్లు జాతీయ స్వాతంత్ర్యాన్ని తిరిగి పొందేటట్లు ఆర్థిక సాంస్కృతిక వికాసం పాదించేటట్లు చేసింది

పెట్టుబడిదారీ - భూస్వామ్య పరిపాలనను కూలదోసిన తరువాత ప్రజలు సోవియట్సు సమాజాన్ని నిర్మించేటందుకు పూనుకుంటే ప్రభుత్వ యంత్రాంగాన్ని కొత్త బర్రాటు చేయవలసి వచ్చింది ఇది చాలా చిక్కులతోకూడిన క్రమ విధానం దౌర్జన్యాన్ని, ప్రజాసేవను కొనసాగించే పాతబూర్జువా ప్రభుత్వ యంత్రాంగాన్ని పూర్తిగా తొలగించవలసివుంది అది, లోగడవున్న పాతసంస్థలను మెరుగుపర్చే విషయంకాదు వాటిని పూర్తిగా రద్దుచేసి వాటిస్థానే పూర్తిగా కొత్తవాటిని నెలకొల్పే విషయం ఇది సోషలిస్టు విప్లవాన్ని ప్రభుత్వాన్ని గురించి మార్క్సిస్టు ఉపదేశంలోని ప్రధాన లక్షణం సోవియట్ యూనియన్‌తన సోషలిస్టు ప్రభుత్వాన్నికనక నెలకొల్పివుండకపోతే ఈనాడు ఉల్లేఖింపబడిన మహత్తమైన ఆశ్చర్యకరమైన విజయాలను ఎన్నటికీ సాధించి వుండేదికాదు

ఆ కారణం చేతనే విప్లవం విజయవంతమైన తరువాత మొదటి నెలలోనే ప్రకటించిన ప్రధాన శాసనాలలో సోవియట్ ప్రభుత్వం అంతకుముందు రాజక వర్గాలవారు అనుభవించుతూ వచ్చిన ప్రత్యేక సదుపాయాలన్నిటినీ రద్దు చేసింది. వ్యూహరచనము. దానిని విధానము. కులతత్వము తాలూకు అవశేషాలన్నింటినీ నిర్మూలించి ది. జాతీయ సమానత్వము శ్రీ సదుపుల మధ్య సమానత్వము మొదలైనవాటిని నెలకొల్పింది.

నూతన శకం

మానవదరిత్రలో మహత్తర మైనఅక్టోబరు సోషలిస్టు విప్లవం ఒక కొత్తశకాన్ని ప్రవేశపెట్టింది అదే పెట్టుబడిదారీ విధానం నుంచి సోషలిజంలోకి పరివర్తనమంచెందే శకం. అది రష్యాలోని ప్రజలనేగాక బాలా యితర దేశాలలోని ప్రజలనూ మేల్కొల్పింది. ఆ రోజులలోనే జర్మనీ, హంగేరీ, టర్కీ, చైనా దేశాలలోని ప్రజలు తమతమ దేశాలలోని పెట్టుబడిదారీ - భూస్వామ్య సంకెళ్ళను త్రెంచిపారవేయడానికి ప్రయత్నించారనే విషయం అందరికీ జ్ఞాపకం వుండే వుంటుంది తగినంత బలం లేకపోవడం కార్మికవర్గం సంఘటితమైవుండకపోవడం వల్లనే వారి ఆశయాలు నెరవేరలేదు.

అంతర్జాతీయ రంగంలో అక్టోబరు విప్లవం పూర్తిగా నూతన పరిస్థితిని సృష్టించింది ప్రతి ఖండంలోనున్న ప్రజలకు తరతరాలుగా వున్న వలస పరిపాలన నుంచి విముక్తి పొందే మార్గాన్ని చూపించింది

సోషలిస్టు రష్యా నెలకొన్నప్పటి నుంచీ ప్రపంచంలో ప్రతి భాగంలోనూ తలంతే ప్రతి జాతీయ విముక్తి ఉద్యమానికీ అన్ని విధాలా సహాయం చేస్తోంది

ఇప్పుడు మరణశయ్యమీద నున్న తలవ విధానం, అలాంటి తీవ్ర సంఘర్షణలో పడి వుండడానికి సోవియట్ యూనియన్ ఉనికి రష్యన్ ప్రజల కారణం

ఈ నాడు ప్రపంచ జనాభాలో మూడోవంతు మంది సోషలిజం క్రింద నివసిస్తున్నారనే మరో యథార్థంకూడా రష్యన్ సోషలిస్టు ఎన్నవ ప్రాముఖ్యతను తెలియ జేస్తున్నది.

ఈనెల 1 వ తేదీన భువనగిరిలోని హనుమాన్ వాడలో యాదవకులానికి చెందిన రాములమ్మ అనే శ్రీ శవమూ కి సంవత్సరములుగల ఆమె కూతురు శవమూ బావిలో తేలియున్నాయి.పోలీసులుశవపరీక్షలుజరిపారు

ఈడూరుహరిజనులపై గ్రామ భూస్వాముల సంఘ బహిష్కరణ

తణుకు నవంబరు 4

తణుకు తాలూకా ఈడూరుగ్రామ భూస్వాములు మంతెన రామచంద్రరాజు నాయకత్వాన ఇతర భూస్వాములు కొందరు హరిజనులపై సంఘ బహిష్కారం అమలు జరపారు.

పంచాయతీఅధ్యక్షులు శ్రీ కాకర్ల రాధాకృష్ణమూర్తిగారు, పెనుమంట్ర పంచాయతీ సమితికి కమ్యూనిస్టుపార్టీ బలపర్చిన శ్రీ రామారెడ్డిగారికి ఓటు చేసినందులకూ పంచాయతీ అధ్యక్షులకు అండగా గ్రామహరిజనులు వున్నందులకూ పంచాయతీ అధ్యక్షునిపైన హరిజనులపైన కక్షవహించారు

మంతెన రామచంద్రరాజు పెన్మెత్స రామలింగరాజు మొదలగు భూస్వాములు వారి అనుయాయులు దండు సూర్యనారాయణరాజు గార్లు హరిజనులను చీలదీసి పెసిడెంటును బలపర్చే హరిజనులపై సాంఘిక బహిష్కరణను అమలు జరిపించుచున్నారు పెన్మెత్స రామలింగరాజు అనే భూస్వామి తనపొలాల్లోను అక్రమంగా పనుచుండి తుంటే కాపాడుతుంటే సుబ్బరావు మీకం పాస్యేలుగార్లను తొలగించారు

చేసుగట్లపైనడవరాదని గ్రామంలోఎవరూ ఈ హరిజనులకు పనులు చూపరాదని అప్పులు యివ్వరాదని వీరితో మాట్లాడితే జరిమానాలు వేస్తామని ఆంక్షలు విధిస్తున్నారు

ఈ విషయాలపై పంచాయతీ అధ్యక్షులు పోలీసుల దృష్టికితెస్తే ఊంకా విచారణలోనే వుండగానే పాలేర్లను బహిష్కరిస్తున్నారు ఇంతవరకు పోలీసు శాఖ ఆగ్రామంపోయి విచారణ చేయలేదు

భూస్వాముల యీ దర్యలవల్ల గ్రామంలో ఉద్రిక్త వాతావరణం పెరుగుచున్నది

అందుచేత తక్షణమే ప్రభుత్వం కలుగజేసుకొని హరిజనులపై జరుగుచున్న సాంఘిక బహిష్కరణ ఆపుచేయ వలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ కానసనస్థుడు శ్రీతంకా సత్యనారాయణగారొక ప్రకటన చేశారు.

పోటీపార్టీతో తనకు సంబంధం లేదని శ్రీ ఎం.మల్లారెడ్డి ప్రకటన

తిమ్మాపురం నవంబరు 5

వరంగల్ తాలూకా తిమ్మాపురంనుండి శ్రీ ఎం మల్లారెడ్డిగారు ఇలా ప్రకటిస్తున్నారు

'ఇటీవల వరంగల్ తాలూకా పోటీ కమ్యూనిస్టుమహాసభ ఎల్లాపురంలోజరిగినదట. ఆ దరోన్ను తాలూకా కమిటి సభ్యుడుగా ఎన్నుకున్నట్లు 'ఆనశ్త

స్వతంత్రపార్టీతో పొత్తుకు తహతహలాడినవారే నేడు పోటీపార్టీ నాయకులు

గుంటూరు జిల్లా కమ్యూనిస్టు మహాసభకు కార్యదర్శి శ్రీకృష్ణ సమర్పించిన నివేదికలో వెల్లడి

మంగళగిరి, నవంబరు 5

గుంటూరుజిల్లా పార్టీ మహాసభ నేడిక్కడ ప్రారంభమైన సందర్భంలో మంగళగిరిలో విజయవాడ - గుంటూరు రోడ్డుమీద అనుణ తోరణాలతో సుందరంగా అలంకరించారు మహాసభ జరిగే స్థలంవరకు ఎర్ర జెండాలు అక్కడక్కడా అమర్చబడి ప్రతినిధులకు స్వాగతం పలుకుతూ రెపరెప లాడుతున్నాయి ఉదయంనుండే జిల్లాలోనిఅన్నితాలూకాలనుండి ప్రతినిధులు సహార్ద ప్రతినిధులు సద్భావనలకి చేయుచున్నారు మహాసభకు దాదాపు 200 మంది ప్రతినిధులు, సౌహార్ద ప్రతినిధులు హాజరయ్యారు

మహాసభ కార్యక్రమం ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరైన శ్రీ పుచ్చపుల శివయ్య హరధ్వానాల మధ్య అరుణపతాకను ఆవిష్కరించారు

గుంటూరుజిల్లా కమ్యూనిస్టుకమిటికార్యదర్శి శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ ప్రతినిధులకు స్వాగత వచనాలు పలికారు తర్వాత మహాసభ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు శ్రేయోకులు ముందుపాటి నాగిరెడ్డి. కృతజ్ఞతాలు, రియాజుద్దీన్‌లతో అధ్యక్షవర్గం, జిల్లాలోని ప్రముఖ నాయకులతో సారథ్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు బోగ్లియాటీ, ఖోరే, గ్రోట్వాల్, వెంకటన్ దేవన్‌ల మరణానికి మహాసభ సంతాపం ప్రకటించింది. నెహ్రూ, బాలిగా, జయసూర్య అచ్యుతమేనన్ మొదలైన ప్రజా నాయకుల సంఘసేవా పరాయణుల మరణానికి సంతాపం తెల్పుతూ మహాసభ తీర్మానాలు చేసింది.

ఇటీవల జూన్ 17 న జిల్లా సమితి సభ్యుడు, పమిడిముక్కల లక్ష్మణరావు హృద్రోగంతో మరణించినందుకు మహాసభ గాఢసంతాపాన్ని తెల్పింది.

ఇటీవల వరదల్లో పలువురు ప్రాణాలు పోగొట్టుకున్నందుకు సంతాపాన్ని ప్రకటిస్తూ, వారి కుటుంబాల పట్ల మహాసభ సానుభూతి వ్యక్తం చేసింది. తర్వాత జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీకృష్ణ ఎజెండాను ప్రవేశపెట్టారు.

మధ్యాహ్నం భోజనానంతరం మహాసభ కార్యక్రమం ఆత్యుత్సాహ వాతావరణంలో తిరిగి ప్రారంభమైనది.

కలకత్తాలో పోటీపార్టీ మహాసభ జరుపుకుంటున్న సందర్భంలో ప్రభుత్వం పోటీపార్టీ నాయకులను దేశరక్షణ చట్టంక్రింద అరెస్టు చేయటాన్ని ఖండిస్తూ, దేశరక్షణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డి ఐ ఆర్ క్రింద దిటెన్యూలుగా వున్న వారినందరినీ విడుదల చేయాలని మహాసభ తీర్మానించింది.

ఒరిస్సా విద్యార్థులపై ప్రభుత్వం కాల్పులు జరపటాన్ని, తీవ్రంగా నిరసిస్తూ, విద్యార్థులపై కేసులను ఉపసంహరించి అందరినీ విడుదల చేయాలనీ పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరపాలని మహాసభ డిమాండు చేసింది.

గుంటకల్లు బళ్ళారి, మార్కాపురం మొదలైన పట్టణాలలో ఆహార ఆందోళన ఉద్యమ సందర్భంలో శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తున్న వారిపై పోలీసులు కాల్పులు జరపటాన్ని మహాసభ ఖండిస్తూ ఇందుకు పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని ఈ అనర్హలన్నింటికీ ప్రభుత్వ దివాళాకోరు ఆహార విధానమే కారణమని మహాసభ స్పష్టంచేసింది.

తూర్పు పాకిస్తాన్‌లో కార్మికులను మూకుమ్మడిగా హత్యగావించటాన్ని మహాసభ తీవ్రంగా ఖండించింది. జిలాలో ఇటీవల మరణించిన పలువురు కమ్యూనిస్టు కార్యకర్తలకు మహాసభ జోహారులర్పించింది.

కార్యదర్శి నివేదిక

శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ కార్యదర్శి నివేదికను మహాసభకు సమర్పిస్తూ కొత్త జిల్లా సమితి ఏ పరిస్థితుల్లో ఏర్పాటు చేయవలసి వచ్చిందో వివరించారు పాత జిల్లా కమిటీ ఏ విధంగా పార్టీ నిబంధనల సుల్లంఘించి, జాతీయ సమితి తీర్మానాలను ధిక్కరించి ముఠాలు కట్టటంద్వారా తమ అభిప్రాయాలను రాజకీయాలను పార్టీ కార్యకర్తలపై రుద్దేందుకు ఏ విధంగా ప్రయత్నించాడు కావించిందో స్పష్టం చేశారు.

తమ అభిప్రాయాలతో ఏకీభవించని వారిని అణగద్రొక్కేందుకు పోటీపార్టీ జిల్లానాయకులు పార్టీ నిర్మాణంలో ఏ విధంగా అవాంఛనీయ ధోరణులు,అవలంబించారో శ్రీ కృష్ణ సోదాహరణంగా వివరించారు.

62 సాధారణ ఎన్నికల్లో పోటీ పార్టీ వారు అభివృద్ధి నిరోధకులతో ఒప్పందాలు చేసుకునేందుకు తహతహ లాడారని పెక్కు చోట్ల కమ్యూనిస్టులు గెలవటానికి అవకాశమున్న నియోజక వర్గాలను స్వతంత్రపార్టీకి కట్టబెట్టటానికి ప్రయత్నించారని తమ అనుయాయులనే ఆయా నియోజక వర్గాలలో పోటీ చేసేట్లు ఏర్పాట్లు చేయడానికి కృషి చేశారని శ్రీకృష్ణ స్పష్టం చేశారు అయితే పార్టీ కార్యకర్తలు చొరవతీసుకొని ముందుకు వచ్చి వారి చర్యలను వ్యతిరేకించిన పలితంగానే పోటీపార్టీవారి ఎత్తులు భగ్నమైనాయని స్పష్టం చేశారు. స్వతంత్ర పార్టీతో 62 లో ఎన్నికల ఒప్పందం చేసుకోలేక పోయినందుకు పోటీ పార్టీవారు విచారాన్ని వ్యక్తంచేస్తున్నారని ఆ అభిప్రాయం సత్తెనపల్లిలో జరిగిన పోటీపార్టీ వారి మహాసభలో స్పష్టంగా వెల్లడైందని శ్రీకృష్ణ వెల్లడించారు

పార్టీ కార్యక్రమం ముసాయిదాపై వివరణ

తర్వాత రాష్ట్రకమ్యూనిస్టు నాయకులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ పార్టీ కార్యక్రమం ముసాయిదాపై ప్రవచిస్తూ, 1947 నుండి దేశ స్వాతంత్ర్యం మొదలైన ప్రధాన విషయాలపై కూడా పార్టీ అవగాహన తప్పుడు ధోరణుల్లోనే ఉంటూ వచ్చిందన్నారు దేశ స్వాతంత్ర్యానంతరం చైనాలోని చాంగ్‌కైషేక్ ప్రభుత్వంతో మన ప్రభుత్వాన్ని పోల్చి మన కార్యక్రమాన్ని రూపొందించుకున్నాం. దుందుడుకు కార్యక్రమాన్ని చేబట్టాం ఫలితాలేమిటో మీకు తెలుసు తర్వాత మన కార్యక్రమాన్ని పునఃపరిశీలన కావించుకొని నాయకత్వాన్ని మార్చుకున్నాం. అయితే చైనాలోవలె విముక్తి ఉద్యమాన్ని లాగి దాలనే తప్పుడు అవగాహనతో అనాటి నూతన నాయకత్వ మూడా ఇచ్చింది.

1951 కార్యక్రమాన్ని పరిశీలిస్తే ప్రభుత్వ పర స్వరూపాన్ని ఎంత తప్పుడుగా అర్థం చేసుకున్నామో వెల్లడవుతుంది. బిటీష్ సామ్రాజ్యవాదుల ప్రయోజనాల పరిరక్షణే భారత ప్రభుత్వ ప్రధానలక్ష్యమని ఆ కార్యక్రమంలో చెప్పాం ఈ తప్పుడుఅవగాహనతో అందనాలు వేసి 1955 ఎన్నికల్లో పాల్గొన్నాం. దాపుతప్పి కళ్ళు లొట్టపోయిన వన్నెంది. ఈ గుణపాఠాలన్నింటినీ గమనంలోకి తీసుకోవాలికి సవరైన విప్లవవాదులమని చెప్పుకొనేవారు విరాకరిస్తున్నారు. సక్రమమైన అవగాహనకు వచ్చేందుకు గతంలో పార్టీచేసిన ప్రతిప్రయత్నాన్నికి ఈ 'విప్లవవాదులు' అవరోధం కల్పిస్తూ వచ్చారు. పైగా మనవల్ని వారు రివిజనిస్టులని నిందిస్తున్నారు. రివిజనిస్టులని నిందించటం వారికి క్రొత్తకాదు గతంలో కామ్రేడ్ అజయఘోష్ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందనేటి, ఆ రోజు స్వాతంత్ర్యం వచ్చి దనటమే రివిజనిజమని సుందరయ్య, బసవ పున్నయ్య ప్రభృతులు నిందించారు.

గతంలోని పార్టీ అనుభవాల నుండి గుణపాఠాలు నేర్చుకుంటూ, ప్రవంద పరిణామాలని, సామ్రాజ్యవాద శిబిర ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని, భారత ప్రభుత్వ వర్గ స్వభావాన్ని జాగ్రత్తగా పరిశీలించి సామ్యవాద వ్యవస్థ నిర్మాణానికి సునం చేసట్టవలసిన విధానాలను, ఎత్తుగడలను రూపొందించుకోవలసి వుంటుందని శ్రీ తమ్మారెడ్డి అన్నారు

భారత ప్రభుత్వ వైదేశికనీతిపై పోటీపార్టీ వైఖరి

శ్రీ బసవపున్నయ్య వివరణ

కలకత్తా నవంబరు 5

భారతదేశ రాజ్యాంగ యంత్రాన్ని కమ్యూనిస్టు పార్టీ 1948 లో "సామ్రాజ్యవాద-భూస్వామిక-బూర్జువామయా గా చిత్రించడంగాని 1951 లో బ్రిటిష్ సామ్రాజ్యవాద రథ చక్రానికి బందింపబడినదిగా వర్ణించడం గాని పూరిగా పొరపాటు అని పోటీపార్టీ మహాసభలో శ్రీ ఎమ్. బసవపున్నయ్య ముసాయిదా కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తూ ఉద్ఘాటించారు

రాజ్యాంగపరమైన పదనలను ఆధారంచేసుకొని, ఈ సూత్రీకరణలు చేయబడినవని ఆయన వివరించారు. కొరియా యుద్ధంలో అమెరికా పనతేలిపోవడంతోను అమెరికా అణ్వస్త్ర గుత్తాధిపత్యాన్ని సోవియట్ యూనియన్ ఛేదించడంతోను ప్రపంచ పరిస్థితులలో పెద్ద మార్పు వచ్చిందని ఆ ప్రభావం భారత దేశంపైకూడా పడిందని శ్రీ బసవపున్నయ్య పేర్కొన్నారు.

భారత ప్రభుత్వం అదిమంచి అదీన విధానాన్నే అనుసరిస్తున్నదని అయితే ఈ విధానానికి అనేక దళంకలవని ఆయన అన్నారు

కైరోలో జరిగిన ఆసియా రాజ్యాల సభలో భారతదేశ పాత్రను ప్రస్తావిస్తూ శ్రీ బసవ పున్నయ్య, ప్రారంభంలో విభేదాలను వ్యక్తం చేసినప్పటికి భారత దేశం చివరకు కైరో మహాసభ సంయుక్త ప్రకటనపై సంతకం చేసిందని, ఆ ప్రకటనలో సామ్రాజ్య వ్యతిరేకత తొలికిసలాడుతున్నదని సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడే దేశాలకు ఆయుధ సహాయాన్ని కూడా అది వాగ్దానం చేసిందని ఆయన వివరించారు

ఉత్తర వియత్నామ్, క్యూబా, హిందూ మహాసముద్రంలో విదేశ స్థావరాలు, మున్నగు సమస్యలపై భారత దేశం గట్టివైఖరిని అవలంబించటంలో విఫలమైందని అదీన విధానంలోని సామ్రాజ్య వ్యతిరేకతను తగ్గించ ప్రయత్నించిందని ఆయన విమర్శించారు.

అయితే భారత ప్రభుత్వం సామ్రాజ్యవాదం పక్షాన చేరిపోయిందనడం పొరపాటు కాగలదని ఆయన వక్కాణించారు.

పరిస్థితుల ప్రభావాన్నిబట్టి భారతదేశ విధానంలోని సామ్రాజ్య వ్యతిరేకాంశాలు మారుతుంటూ వస్తున్నవని ఆయన అన్నారు

భారత రాజ్యాంగ యంత్రం పెట్టుబడిదారీ-భూస్వామ్య రాజ్యాంగ యంత్రమని దీనిలో గుత్తాధిపతులుదే పూర్తి పెత్తనమని శ్రీ బసవపున్నయ్య పేర్కొన్నారు.

గడచిన 17 సంవత్సరాలలోను పెట్టుబడిదారులు బలపడుతూ వచ్చారు దీనివల్లట్టి రాజ్యాంగ యంత్రంపై పెత్తనం వారిదేనని రుజువు అవుతున్నదని ఆయన అన్నారు.

భూసంస్కరణలు అమలు జరపడంలో ప్రభుత్వం విఫలమవటం దీనికి సూచిస్తున్నది. రాజ్యాంగ యంత్రంలో భూస్వాములకు కూడా సలుకులుంటి పున్నదని తేలుతున్నదని ఆయన వివరించారు.

పోటీపార్టీ మహాసభలో శ్రీ బసవపున్నయ్య ప్రసంగం విశేషాలను శ్రీ రామమూర్తి పత్రికలవారికి వివరించారు

శ్రీ బసవపున్నయ్య తన ప్రసంగంలో అదీన విధానాన్ని సమర్థించారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు శ్రీ రామ్మూర్తి సమాధానమిస్తూ అదీన విధానానికి, సామ్రాజ్య వ్యతిరేకతకు వైరుధ్యం లేదన్నారు

రాజకీయ నిర్మాణ విషయికతకు తుదిరూపమిచ్చే అధికారాన్ని మహాసభ కేంద్ర కార్యవర్గానికి నుంజూలు చేసినట్టు ఆయన తెలిపారు.

పోటీపార్టీ మహాసభచే రాజకీయ తీర్మానం ఆమోదం

కలకత్తా నవంబరు 5

గత కొద్దిరోజులుగా ఇక్కడ జరుగుతున్న పోటీకమ్యూనిస్టుపార్టీ మహాసభలో కొద్ది సవరణలు ఆమోదించిన తరువాత రాజకీయ తీర్మానాన్ని గతరాత్రి ఏకగ్రీవంగా ఆమోదించినట్టు ఆపార్టీ ప్రతినిధి ఒకరు నేడిక్కడ అన్నారు

తీర్మానం పూర్తిపాఠాన్ని రేపు విడుదల చేస్తారు.

ప్రధానిశాస్త్రికి,ఆహార శాఖామంత్రికి డాంగే టెలిగ్రాములు

కేరళకు వెంటనే బియ్యం సరఫరా చేయాలని

తిరువనంతపురం నవంబరు 5

కేరళలో ఆహార పరిస్థితి విషమిస్తున్నదని రేషన్ షాపులలోగాని మరెక్కడగాని బియ్యం దొరకడంలేదని కనుక వెంటనే కేంద్ర ప్రభుత్వం తమ దాన్యం నిల్వలనుండి, ఇతర రాష్ట్రాలనుండి కేరళకు బియ్యం సరఫరా చేయాలని భారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్ ఎ. డాంగే నేడు ప్రధాని శాస్త్రికి కేంద్ర ఆహారశాఖ మంత్రికి టెలిగ్రాములు పంపారు.

ఫూల్‌పూర్ ఎలక్షన్లో ఎస్.ఎస్.పి. జనసంఘ్‌ల కలయిక వైఫల్యం

న్యూఢిల్లీ నవంబరు 5

ఫూల్‌పూర్ బై - ఉపఎన్నికలో శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు వ్యతిరేకంగా జనసంఘ పార్టీలో కలసి ఒక అభ్యర్థిని పోటీ పెట్టటంలో ఎస్ ఎస్ పి విఫలమైనందుకు డా॥ రామ మనోహర్ లోహియా నే డిక్కడ విచారం వెలిబుచ్చారు. ఎన్నికైనప్పటికీ తాను యస్ యస్ పి అభ్యర్థికి ఎన్నికల ప్రచారంలో సహాయ పడబానికి నిశ్చయించుకున్నట్లు ఆయన వెల్లడించారు.

ఖమ్మం జిల్లాలో ఒక స్త్రీ హత్య

ఆర్గురికి గాయాలు

హైదరాబాద్ నవంబరు 5

ఖమ్మం జిల్లాలోని గణేశరం గ్రామంలో కిసావత్ సంతుగరోజున రాజకీయ కక్షల కారణంగా జరిగిన కొట్లాటలో 55 సంవత్సరాల వయస్సుగల ఒక స్త్రీ హత్య చేయబడింది మరో ఆర్గురు గాయపడ్డారు. తనిపోయిన స్త్రీ భర్తకుగూడా గాయాలు తగిలాయి ఈ కేసును పోలీసులు రికార్డుచేసి దర్యాప్తు చేస్తున్నారు

శ్రీనగర్ పత్రికా సంపాదకుల విడుదల

శ్రీనగర్ నవంబరు 4

శ్రీనగర్‌నుండి వెలువడే శ్రీనగర్ పోస్టు మార్తాండ్ పత్రికల సంపాదకులను, ప్రచురణ కర్తలను నే డిక్కడ విడుదల చేశారు వీరిని పెప్టెంబరు 2 వ వారంలో అరెస్టు చేశారు.

ఇండియా సమస్యలపై రష్యా శ్రద్ధాసక్తులు

సోవియట్ రాయబారి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 5

ఉత్తర ప్రదేశ్‌లోని హర్గుగంజ్ విద్యుత్కేంద్రానికి 6 కోట్ల రూబుల సాయం చేసే సాంకేతిక సోవియట్ సరఫరా చేసేదుకు నేడు సోవియట్ భారత దేశాల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంలో భారతదేశంలోని సోవియట్ రాయబారి ఐ ఎ. బెనెడిక్టోవ్ ప్రసంగిస్తూ భారతదేశ సమస్యలను అర్థం చేసుకొని సోవియట్ వ్యవహరించగలదనీ, మనుష్యుల అభివృద్ధి రెండుదేశాల మధ్య ఆర్థిక సహకారం అభివృద్ధి చెందుతుందనీఆశ ఉందనీ ఎట్టి సందేహం లేదని అన్నారు

ఈ ఒప్పందం స్వతంత్ర భారతదేశం తరపున ఉత్తరప్రదేశ్ విద్యుత్శక్తిశాఖ అధ్యక్షులు శ్రీ బి లాల్ సోవియట్ తరపున యస్ పి ఉల్లనోవాలు సంతకాలు చేశారు

భారత-సోవియట్ దేశాలమధ్య ఆర్థిక వాణిజ్య సంబంధాల అభివృద్ధికి ఈ ఒప్పందం మరో సోపానమని బెనెడిక్టోవ్ అన్నారు.

దేశాలమధ్య సహకారం స్నేహసంబంధాలు పరస్పర అవగాహన అభివృద్ధి చెందటానికి వాణిజ్య సంబంధాలు ఎంతో ఉపకరిస్తాయని బెనెడిక్టోవ్ అన్నారు భారత సోవియట్ వాణిజ్య సంబంధాలు ఈ విషయానికి దృష్టాంతంగా తీసుకోవచ్చని అయనచెప్పారు.

భారత-సోవియట్ దేశాలమధ్య వాణిజ్యం భారతదేశం వ్యవసాయకంగా పారిశ్రామికంగా బలపడటానికి ఎంతో ఉపయోగ పడుతుందని బెనెడిక్టోవ్ అన్నారు.

భారత-సోవియట్ దేశాల మధ్య స్నేహ సంబంధాలు

నెహ్రూ కాలంలో నెలకొల్పబడిన భారత-సోవియట్ స్నేహ సంబంధాలు పరిపుష్టమవుతున్నవని ఇండో-సోవియట్ సాంస్కృతిక సంఘ అధ్యక్షుడు రష్యా అక్టోబరు విప్లవం 47 వ వార్షికోత్సవసభలో ప్రసంగిస్తూబెనెడిక్టోవ్ అన్నారు

భారత-సోవియట్ దేశాలమధ్య మిత్రత్వ శాంతియుత సహజీవన ఆధారం విజయానికి కార్యాచరణకు ఉపకరించే దేశాలు ప్రముఖ శాంతి సుస్థిరతను నెలకొల్పేందుకు తీవ్ర ప్రయత్నాలు కొనసాగించటం ముదావహమని ఆయన అన్నారు.

నేపాల్ పాకిస్తాన్‌లతో సత్సంబంధాలు త్వరలోనే కుదురుతాయని ధాకాలోని నేపాల్ దౌత్య ప్రతినిధి తెలిపారు.

"జవహర్ జ్యోతి"

న్యూఢిల్లీ నవంబరు 5

కీర్తిశేషులు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గుణ గణాలకు చిహ్నంగా నవంబరు 14 వ తేదీన ఢిల్లీలో ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి జవహర్ జ్యోతి ని వెలిగిస్తారు

ఆయన ఆ జ్యోతిని శాంతివనంలో వెలిగిస్తారు ఏమృత దీపిని యువజన కాంగ్రెసు వారు ఊరేగింపుతో రామలీలా మైదానానికి కొనిపోతారు

ఆ జ్యోతిని దేశంలోని అనేక ప్రాంతాలకు కొనిపోతూ చివరకు వచ్చే సంవత్సరారంభంలో దుర్గాపూర్‌లో జరిగే కాంగ్రెసు మహాసభకు చేరుస్తారు

అమెరికా ఎన్నిక ఫలితాల ప్రాధాన్యం

జాన్సన్‌కు నాజర్ అభినందన సందేశం

కైరో, నవంబరు 5

ప్రపంచ ప్రాధాన్యంగల అనేక సమస్యలపై అమెరికా ప్రజలు తమ అభిమతాన్ని అస్పష్టమైన రీతిలో వ్యక్తం చేశారని అందుకు రాష్ట్రపతి జాన్సన్ సంతోషిస్తున్నామని తెలుపుతూ ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్ అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికైన జాన్సన్‌కు అభినందన సందేశం పంపారు

ఒరిస్సా విద్యార్థుల పికెటింగు

ఈరోజుసహకూడాకొనసాగింపు

భువనేశ్వర్ నవంబరు 5

ఈ రోజున కూడా కాలేజీలు, పాఠశాలల ముందు విద్యార్థుల పికెటింగులు జరిగాయి

ఈ రోజు ఉదయం నుండి తమ ఆందోళన కార్యక్రమాన్ని విరమిస్తున్నామని విద్యార్థి యాక్షన్" కౌన్సిల్ ప్రకటించి నప్పటికీ ఈ పికెటింగులు కొనసాగాయి

ఆందోళనను విరమించవలసిందిగా విద్యార్థి యాక్షన్ కౌన్సిల్‌నుండి తమకు ఎటువంటి ఆదేశము అందలేదని, ఆకారణంగా తాము తమ ఆందోళనను కొనసాగిస్తున్నామని పికెటింగుచేస్తున్న విద్యార్థుల ప్రతినిధులు ఇక్కడ తెలియజేశారు

భువనేశ్వర్‌లోగాని, ఒరిస్సారాష్ట్రంలోని తమకన్న పట్టణాలలోగాని కాలేజీలు, హైస్కూలలు తెరిచినప్పటికి విద్యార్థులు ఎవరూ హాజరుకాని కారణంగా ఈవారాలకూడా అన్నీ కాళీగానే వున్నాయి

యుగోస్లావియా - నేపాల్ దౌత్య సంబంధాలు

రాయబారుల స్థాయిలో ఏర్పాటుకు అంగీకారం

బెల్‌గ్రేడ్ నవంబరు 5

యుగోస్లావియా-నేపాల్ దేశాలకు ప్రస్తుతం గల దౌత్య సంబంధాలను, రాయబారుల స్థాయికి పెంచి, ఉభయ దేశ రాజధానుల్లో రాయబార కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవాలని నేపాల్ ప్రధానమంత్రి శ్రీ తులసిగిరి యుగోస్లావియా అధికార పర్యటన ముగిసిన సందర్భంలో వెలువడిన సంయుక్త ప్రకటనలో పేర్కొనటం జరిగింది

నేపాల్ ప్రధాని తులసిగిరి ఒక వారం రోజులు యుగోస్లావియాలో అధికారయుతంగా పర్యటన జరిపారు

ఇక్కడ వీరు అంతర్జాతీయ సమస్యలగురించి, తమ ఉభయ దేశాలకుచెందిన వివిధ సమస్యల గురించి ప్రభుత్వ అధికారులతోను, నాయకులతోను సంభాషణలు జరిపారు

వీరి పర్యటన అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో యుగోస్లావియా ప్రధాన మంత్రి పీటర్ స్టాంబోలిక్ ప్రధాని డాక్టర్ తులసిగిరి అంతర్జాతీయ సమస్యలను, తమ ఉభయదేశాలకు సంబంధించిన సమస్యలను చర్చించారని పేర్కొనబడింది.

ఈ సంయుక్త ప్రకటన ఇక్కడ తుర్కాతి విడుదల చేయబడింది.

యుగోస్లావియా అధ్యక్షుడు టిటోను తదితర ప్రభుత్వ అధికారులను నాయకులను డాక్టర్ తులసిగిరి ఇక్కడ కలుసుకున్నారు

తూర్పుమలేషియాలో ఇండొనీషియా సైనికచర్యలు

న్యూయార్క్, నవంబరు 5

తూర్పు మలేషియా ప్రాంతంలో ఇండొనీషియా ఇంకా తన సైనిక చర్యలను కొనసాగిస్తూనేవుందని భద్రతా సంఘానికి వ్రాసిన లేఖలో మలేషియా పేర్కొన్నది.

రాజస్థాను క్రయవిక్రయ సంఘ వ్యవహారాలు

న్యూఢిల్లీ, నవంబరు 5

"రాజస్థాన్ క్రయ విక్రయ సంఘ ఆర్థిక అవకతవకలను గురించి కేంద్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ రాజస్థాన్ శాసనసభ ప్రతిపక్ష సభ్యులు ఏడుగురు కేంద్ర హోమ్ మంత్రి శ్రీ నందాకు ఒక మహజరు సమర్పించారు ఈ సంఘం ఏడుగురు స్వతంత్ర జనసంఘం, సంయుక్త సోషలిస్టు పార్టీలవారికి.

బొలీవియారైతులకు భూమిపై హక్కు

జనరల్ కాండియా ప్రకటన

లాపాజ్ నవంబరు 5

ప్రెసిడెంట్ బిక్టర్‌ను కూలద్రోసి బొలీవియాలో అధికారంలోకి వచ్చిన సైనికాధికారి జనరల్ కాండియా ఒక ప్రకటన గావించారు, రైతులకు తమ భూకమతాలపై హక్కుపత్రాలు గ్యారంటీ చేస్తామని అన్నారు

దేశ జనజీవనమంతటను ముఖ్యంగా తన రాష్ట్రం తన ప్రభుత్వం కొనసాగుతుందని చెప్పారు

సూతన ఎన్నికలు జరిగేవరకు తానే ప్రభుత్వానికి అధ్యక్షత వహిస్తానని ఆయన అన్నారు

రాజధాని పూర్తిగా సైనికుల హస్తగతం

లాపాజ్ నవంబరు 5

సాయుధ సైనికులు యూనివర్శిటీ విద్యార్థులు బొలీవియా రాజధాని లాపాజ్ నెదు పూర్తిగా తమ హస్తగతం చేసుకున్నారు.

సనిక ఆవరణలు బ్యారకులు దాడులు కాలాలు మూసివేయబడి వున్నాయి

గత రాత్రి 8 గంటలకు ముందు చిట్టచివరి అధ్యక్షుడు నిక్సరీ అధికారాల కేంద్రాన్ని సైనికులు వశపరుచుకున్నారు.

తిరుగుబాటు సందర్భంలో నిన్న 40 మంది మరణించారనీ, 150 మంది గాయపడ్డారనీ స్థానిక పత్రికలు నేడు ప్రకటించాయి

రాజధాని వదలి పెరూ పారిపోయిన బొలీవియా అధ్యక్షుడు బర్రే నేడొక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ తానే ఇంకా బొలీవియా అధ్యక్షుడనని చెప్పుకున్నాడు.

తనను బొలీవియా ప్రజలు బలపరచుతున్నారనీ, బొలీవియా ప్రజాస్వామ్యతిరుగుబాటు చేసారని ఆయన అన్నారు. బొలీవియా సైన్యంలో మాటికి 90 మంది అధికారులు చెప్పారు

సూతన బొలీవియా ప్రభుత్వాన్ని గుర్తించే ముందు అధికారంలోకి వచ్చిన సైనికబృందం దేశాన్ని సరిగా అజమాయిషీ చేయగలదా లేదా అనే అంశాన్ని, అంతర్జాతీయ బాధ్యతలను నిర్వర్తిస్తుందా లేదనీ చూడవలసి వుందని అమెరికా అధికారు లన్నారు

ప్రభుత్వ అధిపతిగా జనరల్ ఆర్టునో

లాపాజ్, నవంబరు 5

ప్రెసిడెంట్ బిక్టర్‌ను కూలద్రోయబంలో ప్రముఖ పాత్ర వహించిన జనరల్ రెనె అరియంటాస్ ఆధ్వర్యంలో బొలీవియా ప్రభుత్వ సూతన అధికారిగా నియమింపబడినట్లు నేటి రాత్రి ఒక ప్రకటన వెలువడింది

సైనిక ఇంచార్జి ప్రధాని అధిపతి కాండియా తన సహాధ్యక్ష పదవికి రాజీనామా యిచ్చారు వామపక్షీయులున్నతిరేకతకారణంగా కాండియా రాజీనామా యిచ్చినట్లు తెలుస్తున్నది

లావోస్ పరిస్థితిపై రష్యా రాయబారితో డీన్‌రస్క్ చర్చలు

వాషింగ్టన్, నవంబరు 5

అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ వాషింగ్టన్‌లోని రష్యా రాయబారితో నేడు ఆరగంటపైగా లావోస్ పరిస్థితిపై చర్చలు జరిపారు.

రస్క్ కోరికపై ఈసమావేశం జరిగిందనీ గత కొద్దిరోజులలో జరిగిన పరిణామాలపైనా ఈ చర్చలు జరగలేదని అమెరికన్ అధికారులు అన్నారు

రష్యా నాయకత్వంలో వచ్చిన మార్పుల దృష్ట్యా జనీవా సహకార ఉపాధ్యక్ష పదవీ బాధ్యతలను రష్యా నిర్వహిస్తుందని హామీ యివ్వబడిందిగా రస్క్ కోరారని తెలుస్తున్నది. అయితే దానికి రష్యారాయబారి యిచ్చిన సమాధానం ఏమిటో తెలియలేదు.

చెన్‌యీ పెకింగ్ పయనం

కైరో నవంబరు 5

చైనా ఉపప్రధాని విదేశాంగ మంత్రి అయిన చెన్‌యీ కరాచీ మీదుగా పెకింగ్ బయలుదేరినట్టు మధ్యప్రాచ్య వార్తాసంస్థ తెలిపింది

కైరోలో ఆయన ఉన్న ఏడు గంటలలోను ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్‌తో కొంతసేపు సంభాషణ జరిపారు. ఐక్యఅరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు అబుల్ హకీం చైనా రాయబారి చియాకాంగ్‌గారలు కూడా సంభాషణలలో పాల్గొన్నారు.

రిపబ్లికన్ పార్టీ ఓటుమీపై ఐక్ వ్యాఖ్య

ఆగస్టా నవంబరు 5

అమెరికా అధ్యక్ష పదవికి జరిగిన పోటీలో డెమాక్రటిక్ పార్టీ అభ్యర్థి గెలుపొందటం రిపబ్లికన్ పార్టీకి తీవ్రమైన దెబ్బ అని అమెరికా మాజీ అధ్యక్షుడు ఐసన్ హోవర్ నే డిక్కడన్నారు అయితే తిరిగి కోలుకోలేనంత దెబ్బ మీకాదని కూడ ఆయన అన్నారు

రిపబ్లికన్ పార్టీ పట్ల ఏర్పడిన దురభిప్రాయాన్ని తొలగించేందుకు కృషిచేయవలసిందిగా కార్యకర్తలకు ఐక్ విజ్ఞప్తి చేశారు.

ప్రధానంగా ధనవంతులకు ఉపయోగపడే రాజకీయ సిద్ధాంతంగా రిపబ్లికన్‌పార్టీ విధానాలను ప్రజలు భావిస్తున్నారని ఆయన అన్నారు

గత కొద్ది కలతత్వరాలుగా పాలనా వ్యవస్థ ఈ దర్పాన జరగలేదని అమెరికన్ అధికారులు అన్నారు

రష్యా నాయకత్వంలో వచ్చిన మార్పుల దృష్ట్యా జనీవా సహకార ఉపాధ్యక్ష పదవీ బాధ్యతలను రష్యా నిర్వహిస్తుందని హామీ యివ్వబడిందిగా రస్క్ కోరారని తెలుస్తున్నది. అయితే దానికి రష్యారాయబారి యిచ్చిన సమాధానం ఏమిటో తెలియలేదు.

ఎమెన్‌లో పోరాటం విరమణ

కైరో నవంబరు 5

ఎమెన్ రాయబిస్టు సైనిక దళాలకు రిపబ్లికన్ దళాలకు మధ్యగల పోరాట విరమణ ఒప్పందంపై సంతకాలు పూర్తయ్యాయి నవంబరు 8 నుండి ఈఒప్పందం అమలులోకి వస్తుందనీ మధ్యాసియా వార్తా సంస్థ ప్రకటించింది

సౌదీఅరేబియా రాజు ఫైజల్‌కు నాజర్‌కు మధ్య కుదిరిన ఒప్పందం అనంతరం ఏర్పాటుచేసిన సన్నాహక కమిటీ ఈ ఒప్పందాన్ని రూపొందించింది. ఈ కమిటీలో ఎమెన్‌లోని ఐదుగురు ఎక్కువవారున్నారు.

కమిటీ నిర్ణయాలు యివి:

1 నవంబరు 8 నుంచి పోరాట విరమణను పాటించటం.

2 వచ్చే నవంబరు 28 న ఎమెన్ మహాసభ జరుగుతుంది

3 ఈ మహాసభకు 189 మంది సభ్యులు హాజరవుతారు ఇందులో అన్నివర్గాలు ప్రాతినిధ్యం వుంటుంది

4 ఒప్పందం అమలు జరపడానికి సౌదీ అరేబియా అరబ్ రిపబ్లిక్‌లు వేర్వేరుగానూ, సంయుక్తంగానీ తోడ్పడాలి

చైనా జరిపిన అణుపరీక్ష దృశ్యం

జపాన్ పత్రికలో ప్రచురణ

టోకియో, నవంబరు 5

అక్టోబరు 16 వ తేదీన చైనా జరిపిన అణుపరీక్ష చిత్రాన్ని జపాన్ దినపత్రిక అసాహా షింబున్ నేడు ప్రచురించింది.